


సూర్య
నేటి దినపత్రిక
కర్నూలు | నంద్యాల
సోమవారం | 15 జనవరి 2024 | పేజీలు 8

# వైభవంగా గోదాదేవి కళ్యాణం

## భారీగా తరలివచ్చిన భక్తులు

**ఆళ్ళగడ్డ, మేజర్‌న్యూస్ :** ప్రముఖ వైష్ణవి క్షేత్రమైన అహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో ఆదివారం రాత్రి సంక్రాంతి భోగి పండుగ సందర్భంగా శ్రీ గోదాదేవి, శ్రీ ప్రహ్లాద వరద స్వాములకు కల్యాణోత్సవం వైభవంగా జరిగింది.



మధ్యాహ్నం ఉత్సవ మూర్తులైన శ్రీ ప్రహ్లాద వరద స్వామి, శ్రీదేవి, భూదేవి అమ్మవారితో పాటు గోదాదేవి అమ్మవారికి కూడా పంచామృత అభిషేకం నిర్వహించారు. అనంతరం పట్టు వస్త్రాలు, పూలమాలతో అలంకరించి ఆలయ మిగతా 2లో

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** నగరంలోని శ్రీభగవాన్ శ్రీ బాలసాయిబాబా ఆశ్రమంలో జరిగిన శ్రీ బాలసాయిబాబా జన్మదిన వేడుకల్లో ముఖ్యఅతిధిగా రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ బి.వై.రామయ్య, మాజీ ఎమ్మెల్యేలు ఎస్వీ మోహన్‌రెడ్డి, మదనగోపాల్, విశ్వహిందూ పరిషత్ నాయకులు నందిరెడ్డి సాయిరెడ్డి, గోరంట్ల రమణ, బాలసాయి సెంటల్ ట్రస్ట్ రామారావు పాల్గొన్నారు. ఈసందర్భంగా శ్రీ బాలసాయిబాబా సమాధిపై పుష్పగుచ్చాలు ఉంచి నివాళులర్పించారు. అనంతరం భగవాన్ శ్రీబాల సాయిబాబా జన్మదినం సందర్భంగా పేదలకు గ్రైండర్లు, కుట్టుమిషన్లు, వికలాంగులకు త్రిచక్ర వాహనాలు మిగతా 2లో

### శ్రీబాలసాయిబాబా జన్మదిన వేడుకల్లో

# మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న దృశ్యం



## శ్రీ బాలసాయిబాబా జన్మదిన వేడుకల్లో మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ

(మొదటిపేజీ తరువాయి)

అందజేశారు. ఈ సందర్భంగా టీజీ వెంకటేష్ మాట్లాడుతూ శ్రీ బాల సాయిబాబా భౌతికంగా దూరమైనప్పటికీ ఆయన చేసిన సేవలు రూపంలో నిరంతరం మన మధ్యనే ఉంటారన్నారు. ఎవరి నుంచి ఏమీ ఆశించకుండా పేదలకు సేవా కార్యక్రమాలు నిర్వహించారన్నారు. ఆయన ఆశీస్సులతో ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో ఉండాలన్నారు. అనంతరం టీజీ వెంకటేష్, బి.వై.రామయ్యలను సన్మానించారు.

## బిసిల ద్రోహి జగన్



**బెల్‌గల్, మేజర్ న్యూస్ :** బిసి ల ద్రోహి జగన్ అని తెలుగుదేశం పార్టి యువనాయకులు బొగ్గుల దస్తగిరి అన్నారు. ఆదివారం మండలంలోని బెల్‌గల్, పోలకల్, గొల్లలదొడ్డి, బురాన్‌దొడ్డి గ్రామాల్లో బాబు శ్యూరిటీ భవిశ్యత్ గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బొగ్గుల దస్తగిరి మాట్లాడుతూ తెలుగుదేశంపార్టి బిసిల పార్టి అన్నారు. బిసిల అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్య మన్నారు. జగన్ బిసిలకు మొండిచెయ్యి అందించారని ఆయన విమర్శించారు. రానున్న ఎన్ని కల్లో వైయస్సార్ కాంగ్రెస్‌పార్టిని తరిమివెయ్యాలన్నారు. ఈ కర్యక్రమంలో మాజీ మండల కార్య దర్శి చిన్న తిమ్మప్ప, పోలకల్ అమర్, గుడిపాడు మహేశ్వరరెడ్డి, మాజీ జెడ్‌పిటిసి చంద్రశేఖర్, మాజీ ఎంపిపి బీమన్న, ధనుంజయ, బాలాజీ, వెంకటేష్, జిక్రియ తదితరులు పాల్గొన్నారు.

## బసాపురంలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న వైసీపీ మండల కన్వీనర్

**మంత్రాలయంరూరల్, మేజర్‌న్యూస్ :** మంత్రాలయం మండల పరిధిలో రాంపురం గ్రామంలో వెలసిన శ్రీరామలింగేశ్వరస్వామి జాతర, సంక్రాంతి పండుగ సందర్భంగా, 52 బసాపురం గ్రామంలో ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి, రాంపురం రెడ్డి సోదరుల ఆదేశాల మేరకు బసాపురం ప్రీమియర్ లీగల్ క్రికెట్ టోర్నమెంట్ పోటీలను ఆదివారం నిర్వహించారు. ఈ పోటీలను ఎమ్మెల్యే ఆదేశాల మేరకు వైసీపీ మండల అధ్యక్షుడు భీమ్‌రెడ్డి రిబ్బన్ కట్ చేసి క్రికెట్ పోటీలను ప్రారంభించి క్రీడాకారులకు క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. ఆర్గనైజర్లు ఆయనకు పూలమాలలు వేసి శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్లు నాగరాజు, హేమతప్ప, మంజునాథ్, హరి, భీమా, ఉరుకుంద, తదితరులు పాల్గొన్నారు.

## ఉడుములపాడు గ్రామంలో ముగ్గుల పోటీలు

### బహుమతులు అందించిన సర్పంచ్ ఉప్పరి రాధమ్మ



మహిళకు బహుమతి అందిస్తున్న సర్పంచ్ ఉప్పరి రాధమ్మ

**డోన్, మేజర్‌న్యూస్‌:** సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఆదివారం భోగి సందర్భంగా మండల పరిధిలోని ఉడుములపాడు గ్రామ శ్రీఆంజనేయస్వామి ఆలయం ముందు గ్రామ మహిళలకు ముగ్గుల పోటీలను గ్రామ సర్పంచ్ ఉప్పరి రాధమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన మహిళలు అధిక సంఖ్యలో ముగ్గుల పోటీలలో పాల్గొన్నారు. అనంతరం ముగ్గుల పోటీలలో గెలుపొందిన మహిళలకు గ్రామ సర్పంచ్ ఉప్పరి రాధమ్మ చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

## జన్‌మన్ కార్యక్రమ ప్రసరణకు స్థలం పరిశీలన



స్థలాన్ని పరిశీలిస్తున్న అధికారులు

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** గిరిజనుల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధాన మంత్రి జన్‌మన్ కార్యక్రమం ప్రసారానికి ఐటిడిఏ శ్రీశైలం ప్రాజెక్ట్ అధికారి డా.రవీంద్రారెడ్డె ఆదివారం స్థల పరిశీలనను చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడి దేశ వ్యాప్తంగా చెంచు ప్రజలతో ప్రత్యక్ష ప్రసారం ద్వారా మాట్లాడనున్నారు. నంద్యాల పట్టణంలోని నెరవాడ గురుకుల పాఠశాల ప్రాంగణంను పరిశీలించారు. అధికారులు పాఠశాల సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ ఆర్‌జె కశప్, వెంకటశివప్రసాద్, ఐటిడిఏ అధికారులు, పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా గోదాదేవి కళ్యాణం





(మొదటిపేజీ తరువాయి)

ప్రధాన అర్చకులు వేణుగోపాలచార్యులు, అర్చక బృందం ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం అహోబిలం నిర్వహించారు. రాత్రి శ్రీ ప్రహ్లాదవరద స్వామి, గోదాదేవి అమ్మవారి కళ్యాణోత్సవం చూడ ముచ్చట నిర్వహించారు. ముందుగా నిర్వహించిన ఎదుర్కోల కార్యక్రమం చూపులను ఆకట్టుకుంది. అనంతరం ఉత్సవ మూర్తులను ఊరేగింపుగా కళ్యాణ మండపం వద్దకు తీసుకొని వచ్చి ఆశీనులను చేసి సాంప్రదాయం ప్రకారం కంకణ దారుణ, జీలకర్ర బెల్లం తంతు ముగియగానే వందలాదిమంది భక్తులు వీక్షిస్తుండగా మాంగల్య ధారణ కార్యక్రమం మాంగల్య ధారణ కార్యక్రమం జరిగింది. అహోబిలం మఠం 46వ పీఠాధిపతి సమక్షంలో ఈ కళ్యాణ ఉత్సవం నిర్వహించారు. జిపిఏ సంపత్, ఓ ఎస్ డి శివప్రసాదరావు, కమ్యూనికేషన్ అధికారి సేతురామన్ అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## అభివృద్ధిని విస్మరించిన వైసీపీ ప్రభుత్వాన్ని సాగనంపాలి

### – జనసేన నాయకులు



రోడ్డుపై నిల్వ ఉన్న మురికినీటిని చూపిస్తున్న జనసేన నాయకులు

**ఆదోని రూరల్, మేజర్ న్యూస్ :** గ్రామాల్లో అభివృద్ధిని విస్మరించిన వైసీపీ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపాలని జనసేన మండల అధ్యక్షుడు తాహేర్ వలి, నాయకులు భీమన్న, లోకేష్‌లు పేర్కొన్నారు. ఆదివారం నెట్టేకల్లు గ్రామంలోని వీధుల్లో రోడ్లు, డ్రైనేజీలను జనసేన నాయకులు పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ, గ్రామాల్లో అభివృద్ధి చేశామని గొప్పలు చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఆదోని మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి కరువు సహాయ చర్యలు చేపట్టడంలో నిర్లక్ష్యం చేశారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. వైసీపీ ప్రభుత్వం ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి పెత్తందారుల పక్షాన ఉన్నారన్న విషయం ప్రజలు గమనించాలన్నారు. నెట్టేకల్లు గ్రామంలో ఏ వీధికెళ్లినా సీసీ రోడ్లు, మురికి కాల్వలు లేక ప్రజలు దుర్భరమైన జీవనం కొనసాగిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే గడప గడపకెళ్ళినా సమస్యలను పరిష్కరించడంలో విఫలం చెందారన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ, జనసేన పొత్తును ప్రజలు ఆశీర్వాదించాలని, సమస్యలన్నింటికి పరిష్కారం టీడీపీ, జనసేనతోనే సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, కార్యకర్తలు మునిస్వామి, నాగేంద్ర, సాయికుమార్, రామాంజి, శీను, వీరాంజి, సీతా రాముడు, వీరేష్, అజయ్, మహేష్, అయ్యప్ప, రాము, గోవిందు, జయరాం, రాకేష్, తదితరులు పాల్గొన్నారు.



క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న దృశ్యం

## టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

**గడివేముల, మేజర్‌న్యూస్ :** గడివేముల మండలంలోని బిలకలగూడూరు గ్రామంలో ఆదివారం సంక్రాంతి పండుగ సందర్భంగా టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ పోటీలను టీడీపీ యువ నాయకులు సయ్యద్ అబ్దుల్ ఖాలిద్ బాషా, కాంట్రాక్టర్ దౌలత్ బాషా, సీనియర్ టీడీపీ నాయకులు నారాయణలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఖాలిద్ బాషా మాట్లాడుతూ పోటీల్లో గెలుపోటములు సహజమని అన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని అన్నారు. గెలుపోటములతో సంబంధం లేకుండా పోటీతత్వంతో, క్రీడా స్పూర్తితో క్రీడాకారులు పాల్గొనాలని అన్నారు. గ్రామీణ స్థాయి నుంచి జాతీయ స్థాయికి ఎదిగిన క్రీడాకారులను ఆదర్శంగా తీసుకుని జీవితంలో ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. పోటీల్లో గెలుపొందిన వారికి మొదటి బహుమతిని టీడీపీ యువ నాయకులు సయ్యద్ అబ్దుల్ ఖాలిద్ బాషా రూ.15 వేలు, రెండవ బహుమతి కాంట్రాక్టర్ దౌలత్ బాషా రూ.10 వేలు, మూడవ బహుమతి సీనియర్ టీడీపీ నాయకులు నారాయణ రూ.5 వేలు బహుకరించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## సంక్రాంతి పండుగ నుంచి ప్రజల కష్టాలు తొలగాలి

### – 1300 మందికి చీరలు పంపిణీ



అభిరుచి మధుకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఆర్యవైశ్య మహిళా నాయకురాలు

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రజలందరికీ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరీ ఆశీస్సులు కలగాలని సంక్రాంతి పండుగ నుంచి ప్రజల కష్టాలు తొలగి సుఖసంతోషాలతో ఉండాలని నంద్యాల బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ అభిరుచి మధు కోరారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆర్యవైశ్య మహిళా సంఘం అధ్యక్షురాలు జక్కా రాజేశ్వరీ, మహిళా సంఘం అధ్యక్షురాలు శ్రీలక్ష్మి, కాల్వ పద్మ, బీజేపీ పట్టణ అధ్యక్షులు కశెట్టి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో అభిరుచి మధు చేతుల మీదుగా 1300 మంది మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అభిరుచి మధు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ నుంచి ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని అన్నారు. ఉన్నతంగా ఎదగాలంటే మహిళల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. ఈ కార్యక్రమంలో స్వాతి, గంగాధర్, కృష్ణారెడ్డి, రామసుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## బిసి రథయాత్రను జయప్రదం చేయండి



రథయాత్ర కరపత్రాలను విడుదల చేస్తున్న బిసి నాయకులు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** బిసిలు ఎదుర్కొంటున్న సమస్యలు, వారి సంక్షేమాభివృద్ధికి ప్రభుత్వాలు కృషి చేయాలని చేపట్టే బిసి రథయాత్రను జయప్రదం చే యాలని బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి రఘురాముడు యాదవ్, నియోజకవర్గ అధ్యక్షులు వెంకటస్వామి గౌడు, ప్రధాన కార్యదర్శి బాలస్వామి యాదవ్, గౌరవ అధ్యక్షులు రామకృష్ణ, పట్టణ అధ్యక్షులు శ్రీహరిలు అన్నారు. ఆదివారం బిసి సంఘం కార్యాలయంలో రథయాత్ర ప్రచార కరపత్రాలను బిసి నాయకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి దశబ్దాలు గడుస్తున్నా బిసిల తలరాతలు మారలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా, ఎంతమంది నాయకులు మారినా బిసి తలరాతలు మారడం లేదని, ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా బిసిలు దయనీయ స్థితిలో ఉన్నారని అన్నారు. బిసిల రాతలు మారాలన్నా, నేతలు మారాలన్నా మన ఆలోచన విధానం మారాలని, సమసమాజ స్థాపన కోసం, సామాజిక న్యాయం కోసం ఉద్యమించక తప్పదన్నారు. బిసిలంతా ఏకమై రాజ్యాధికారం వైపు ఉద్యమించాలని, రాజ్యాధికారంతోనే బిసి తలరాతలు మారుతాయని అన్నారు. మద్యానికి, నోటుకు ఓటువేసే తీరు మారాలని, బిసిలకే ఓటు వేసుకొని రాజ్యాధికారాన్ని దక్కించుకొనే దిశగా పోరాడాలన్నారు. ఈనెల 18న చేపట్టే బిసి రథయాత్రలో ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిసి నాయకులు వీరన్న, నాగరాజు, డీలర్ రమణ, పెద్దన్న, డా. వెంకటేశ్వర్లు, రాము గౌడు, భాస్కర్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్‌డిపిఐ పార్టీ అసెంబ్లీ అభ్యర్ధుల మొదటి విడత జాబితా విడుదల



**నంద్యాలటౌన్,మేజర్‌న్యూస్:** ఏపీలో అసెంబ్లి ఎన్నికలు దగ్గరపడుతున్న నేపథ్యంలోఎస్‌డిపిఐ పార్టీ జాతీయ నాయకత్వం 6మంది అభ్యర్థులతో మొదటి విడత జాబితా ప్రకటించారు.ఆదివారం నంద్యాల జిల్లా ఎస్ డి పి ఐ పార్టీ కార్యాలయంలో ఎస్ డి పి ఐ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు హాఫిజ్ అతావుల్లా ఖాన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎస్‌డిపిఐ పార్టీజాతీయప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఇలియాస్ తుంబె,జాతీయ ముఖ్యఅతిథిగా పాల్గొని రానున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర 2024 అసెంబ్లీ ఎన్నికల బరిలో ఎస్ డిపిఐ పార్టీమొదటి విడత అభ్యర్థులను ప్రకటించారు.నంద్యాల అసెంబ్లీ అభ్యర్థిగా ఫాజిల్ దేశాయ్,శ్రీశైలం అసెంబ్లీ అభ్యర్థిగా యన్.కెయూనుస్, నందికొట్కూరు అసెంబ్లీ అభ్యర్థిగా లింకన్ రాజు, కర్నూలు అసెంబ్లీ అభ్యర్థిగా షైక్ జహంగీర్ అహమ్మద్,ఎమ్మిగనూరు అసెంబ్లీ అభ్యర్థిగా హాజీ అబ్దుల్ ఖాదర్,నెల్లూరు రూరల్ అసెంబ్లీ అభ్యర్థిగా సయ్యద్ ఫాజిల్ పోటీ చేస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో జాతీయ కార్యదర్శి మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంచార్జ్ అబ్దుల్ సత్తార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు రాష్ట్ర ఎన్నికల ఇన్చార్జ్ అబ్దుల్లా బేగ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అబ్దుల్లా ఖాన్ మరియు జిల్లా మరియు అసెంబ్లీ నాయకులు పాల్గొన్నారు.

# అధ్వాన స్థితిలో పీకలబెట్ట రోడ్డు..



**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** పెద్దకడుబూరు మండల పరిధిలోని పీకలబెట్ట రోడ్డు అధ్వాన స్థితిలో ఉన్నదని, ఈ రోడ్డు పై కనీసం పాదచారులు మోటర్ బైక్‌లు కూడా వెళ్ళలేని పరిస్థితిలో ఉందనిగ్రామస్తులు తెలిపారు. అలాగే మా గ్రామంలోని ప్రజలు రైల్వే ట్రాక్ దాటిన తర్వాతనే ఇతర పట్టణాలకు వెళ్లి తమ పనులు ముగించుకొని తమ తమ ఇంటి గూడులకు వెళ్ళవలసిన పరిస్థితి దాపురించిందని వారు తెలిపారు. లేదంటే పీకలబెట్ట నుండి రైల్వే ట్రాక్ వెంబడి సుమారుగా ఒక కిలోమీటరు దూరం వరకు నడిచి ఇతర గ్రామాలు, పట్టణాలకు తిరిగి తమ స్వంత ఇళ్లుకు చేరుకోవలసి ఉంటుందని చెప్పారు. అలాగే రోడ్డు పై కంకర తేలిన్నప్పటికి కనీసం పంచాయతీ రాజ్ శాఖ అధికారులు ఏ మాత్రం పట్టించుకోవడం లేదని కనీసం రోడ్డు పై గ్రావెల్ కూడా వేయడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అదే విధంగా గ్రామంలో వైద్యం పంట ఉత్పత్తులను మార్కెట్లోకి తరలించాలన్న మరింత ఇబ్బందులకు గురవుతున్నామన్నారు. ఇప్పటికైనా పంచాయతీ రాజ్ శాఖ అధికారులు స్పందించి వెంటనే పీకలగొట్టురోడ్డుపై కనీసం గ్రావెల్ వేయించి ప్రజలకు సురక్షితమైన రోడ్డు వేయించిటట్లు చూడాలని పలువురు గ్రామస్తులు అధికారులను కోరారు.

# ముస్లింలందరూ వచ్చే ఎన్నికల్లో టీడీపీకి ఓటు వేయాలి

**– మాజీ శాసనమండలి చైర్మన్ ఎం.ఎ.షరీఫ్**



ఐక్యత చాటుతున్న దృశ్యం

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి :** ముస్లిం ఓట్లతో ఎన్నికల్లో గెలిచిన నేతలు ముస్లింలకు ఏం చేశారని మాజీ శాసనమంలి చైర్మన్ ఎం.ఎ. షరీఫ్ ప్రశ్నించారు. ఆదివారం కర్నూలు నగరంలోని మౌర్య ఇన్‌లో మైనార్టీ నగర కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముస్లిం, మైనార్టీల ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సమావేశంలో కర్నూలు టీడీపీ ఇన్‌చార్జి టీజీభరత్, మైనార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ముస్తాక్‌మౌలానా, జనసేన కర్నూలు అసెంబ్లీ ఇన్‌చార్జి అర్షద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీజీ కుటుంబం అంటే నిస్వార్థంగా ప్రజలు సేవ చేస్తుందన్న విసయం అందరికీ తెలుసన్నారు. అందుకే వచ్చే ఎన్నికల్లో టీజీ భరత్‌ను గెలిపించాలని కోరారు. కర్నూలులో లక్షకుపైగా ఉన్న ముస్లింలకు న్యాయం జరగాలి లేదా హఫీజ్‌ఖాన్ ఒక్కరికి న్యాయయం జరగాలా అని అన్నారు. మైనార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ముస్తాన్‌మౌలానా మాట్లాడుతూ వైసీపీకి ముస్లింపై ప్రేమ ఉంటే ఉర్దూ యూనివర్సిటీ ఎప్పుడో పూర్తయ్యేది అన్నారు. ఎమ్మెల్యే హఫీజ్‌కాన్ గురించి ఇప్పుడు అందరికీ తెలిసిపోయిందన్నారు. కర్నూలు అభివృద్ధి చెందాలంటే నిస్వార్థంగా సేవ చేస్తున్న టీజీ భరత్‌ను ఎమ్మెల్యేగా గెలిపించాలని ఆయన ముస్లింలను కోరారు. టీజీ భరత్ మాట్లాడుతూ రాష్ట్రం మూడు ముక్కలు కాకుండా ఉందంటే మూడు రాజధానుల బిల్లు శాసనమండలికి వచ్చిప్పుడు దానిని ఆమోదించకుండా సెలెక్ట్ కమిటీకి పంపిన ఎం.ఎ.షరీఫ్ కారణమన్నారు. ప్రజా సేవ చేసేందుకు రాజకీయాల్లో ఉన్న టీజీ కుటుంబాన్ని ఓడించేందుకు జాయింట్ యాక్షన్ కమిటీలు ఏర్పాటు చేసుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు హమీద్, వాహిద్, మన్సూర్ అలీఖాన్, ముంతాజ్, బషీర్, అబ్బాస్, ఇబ్రహీం, మెహబూబ్, ఇమ్రాన్‌సలీం, అలీఖాన్, మెహబూబ్‌ఖాన్, మహమ్మద్‌గౌస్, సలీంఖాన్, ఖాజామోహిద్దీన్, రమీజ్‌బాష, కె.వి.సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

# భోగి మంటల వద్ద నిరసన

**ఆస్పరి,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వంఇటీవల ఆంధ్రప్రదేశ్‌భూహక్కుల చట్టం (ఏపి ల్యాండ్ టైటిలింగ్‌యాక్టు 2023ను తీసుకురావడంతో, ఈ చట్టం వలన ప్రజల స్థిరాస్తి హక్కులకు తీవ్ర ప్రమాదం జరుగుతోందని సీపీఐ జిల్లా అధ్యక్షుడు నాగేంద్రయ్య పేర్కొన్నారు. ఆదివారం రైతు సంఘం ఆధ్వర్యంలో ఆస్పరి మండల కైరుప్పుల, ముత్తుకూరు, పుప్పాలదొడ్డి, బిల్లేకల్లు, యాటకల్లు, తురువగల్లు గ్రామాల్లో బోగిమంటల వద్ద నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,భూహక్కు చట్టం వలన ఏటువంటి ప్రయోజనం లేదని, న్యాయవాదులకు, రైతులపై భారం పడుతుందన్నారు. ఈ చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని వారు కోరారు. రైతు సంఘం నాయకులు నాగేష్, బిజి వీరేష్, రామిరెడ్డి, రాగులయ్య, పాల్గొన్నారు.



భోగి మంటల వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న రైతు సంఘం నాయకులు

# తప్పుడు వాగ్దానాలు మానుకోవాలి

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:**

డీఎస్సీ నోటిఫికేషన్‌పై రాష్ట్ర ప్రభుత్వం తప్పుడు ప్రకటనలు, వాగ్దానాలు మానుకొని ఉపాధ్యాయుల భర్తీ కోసం డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని ఏఐవైఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం కలెక్టర్ కార్యాలయం ముందు భోగీ మంటల్లో రాష్ట్ర ప్రభుత్వ తప్పుడు ప్రకటనలు, వాగ్దానాల పత్రాలను వేసి కాల్చి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క డీఎస్సీ ప్రకటన చేయలేదన్నారు. వెంటనే డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు రామక్రిష్ణారెడ్డి, బాబయ్య, చంటి, శ్రీకాంత్, చంద్ర, ప్రభాకర్, సురేంద్రయాదవ్, వీరయ్య, మహేష్, శివ పాల్గొన్నారు.






# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



మృతి చెందిన చిరంజీవి

**దేవనకొండ ,మేజర్ న్యూస్ :** మండల పరిది లోని ఈదులదేవరబండ గ్రామ సమీపంలో రోడ్డు ప్రమాదంలో ఈడిగ చింజీవి (24)అనే యువకుడు మృతి చెందిన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది.వివరాల మేరకు బంటుపల్లి గ్రామానికి చెందిన చిరంజీవి హైదరాబాద్‌లో ప్రైవేట్ ఉద్యోగం చేస్తూ సంక్రాంతి పండుగ సందర్భంగా తన స్వగ్రామానికి ఆదివారం ఉదయాన్నే తన మోటార్ సైకిల్‌పై వస్తుండగా ఈదులదేవరబండ సమీపంలో ఈదులదేవరబండ గ్రామానికి చెందిన ఎపి27 బిఎల్1719 అనే కారు ఎదురుగా వచ్చి ఢీ కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు జరిగిందన్నారు.అదే మోటార్ సైకిల్‌పై వస్తున్న బాలు అనే యువకుడికి తీవ్ర గాయాలు కావడంతో కర్నూలు ఆసుపత్రికి తరలించారు.విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలికి చేరుకుని మృతుడిని పోస్టుమార్టం నిమిత్తం తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# 12మంది పేకాట రాయుళ్లు అరెస్ట్

**పేకాట స్థావరంపై పోలీసుల దాడి..రూ.53 వేల నగదు స్వాధీనం**

**ఆదోని టౌన్, మేజర్ న్యూస్:** గుట్టుచప్పుడు కాకుండా పేకాట ఆడుతున్న స్థావరంపై పోలీసులు దాడి చేసి వారిని అరెస్టు చేసిన ఘటన ఆదోని పట్టణంలో ఆదివారం చోటు చేసుకుంది. వన్ టౌన్ సీఐ తేజమూర్తి తెలిపిన వివరాల ప్రకారం.. కర్నూలు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఆదోని డీఎస్పీ శివనారాయణ స్వామి ఆధ్వర్యంలో వన్ టౌన్ సీఐ తేజమూర్తి, ఎస్ఐ లక్ష్మీనారాయణ సిబ్బందితో కలిసి దాడులు జరిపినట్లు తెలిపారు. స్థానిక మైనారిటీ కాలనీ ప్రాంతంలో కంప చెట్లలో కొంతమంది పేకాట ఆడుతున్నట్లు పక్కా సమాచారం అందడంతో పోలీసులు అక్కడికి వెళ్లారు. ఆ విషయం గమనించిన పేకాట రాయుళ్లు పరుగులు తీయడంతో పోలీసులు చాకచక్యంగా వెంటాడి పట్టుకుని అరెస్టు చేశారు. పట్టుబడినవారిలోనాగరాజు,గిడ్డయ్య, రాఘవేంద్ర, వీరేంద్ర,షేక్ షార్తజ్, వి. నాగరాజు, గోవిందు, లక్ష్మన్న, సిద్ధా, షేక్ తాహేర్ బాషా, జగదీశ్, మహబూబ్ లు ఉన్నారు. వీరందరూ ఆదోని పట్టణ వాసులుగా పోలీసులు గుర్తించారు. వీరి నుంచి రూ.53,370 వేల నగదును, 52 పేక ముక్కలను స్వాధీనపరచుకుని కేసు నమోదు చేసినట్లు సీఐ వెల్లడించారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన ఎంతటి వారినైనా ఉపేక్షించే ప్రసక్తే లేదని వన్ టౌన్ సీఐ తేజమూర్తి హెచ్చరించారు.

# అప్పులబాధ తాళలేక రైతు ఆత్మహత్య



ఆత్మహత్య చేసుకున్న రైతు శ్రీనివాసరెడ్డి

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** అప్పుల బాధతాళలేక రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన కొమరోలు గ్రామంలో చోటు చేసుకుంది. కొమరోలు గ్రామానికి చెందిన గిరిగారి శ్రీనివాసరెడ్డి(53) 8 ఎకరాల పొలాన్ని కౌలుకు తీసుకొని పంటలు సాగు చేశాడు. పంటల సాగు కోసం రూ.9లక్షలు అప్పులు చేశాడు. అయితే వర్షాభావ పరిస్థితులు పంటలు చేతికి అందక పెట్టిన పెట్టుబడులు మట్టిపాలయ్యాయి. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన శ్రీనివాసరెడ్డి అప్పులు ఎలా తీర్చాలో దిక్కుతోచక పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గమనించిన బంధువులు చికిత్స నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందాడు. మృతుడి భార్య ఇందిరమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఓర్వకల్లు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# కర్ణాటక మద్యం స్వాధీనం – డ్రైవర్ అరెస్టు, వాహనం సీజ్



స్వాధీనం చేసుకున్న మద్యంతో పోలీసులు

**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** మంత్రాలయం మండల పరిధిలోని బుధూరు గ్రామ సమీపాన అక్రమంగా తరలిస్తున్న మద్యాన్ని స్వాధీనం చేసుకున్న సంఘటన ఆదివారం చోటు చేసుకొంది.ఎక్సైజ్ ఎస్.ఐ.ఓజయరాం నాయక్‌తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మంత్రాలయం మండల పరిధిలోనివగరూరు గ్రామానికి చెందిన కట్టుబడి ఖాదర్, బోయ మహాదేవప్ప, పెద్దకడు బూరు మండలం బోయ మారెన్నలు అక్రమంగా కర్ణాటక మద్యాన్ని 2,688 ఒరిజినల్ ఛాయస్ టెట్రా ప్యాకెట్ల చివర్లేట్ టవేరా వాహనంలో తరలిస్తుండగా, బుధూరు గ్రామం చౌరస్తా వద్ద పోలీసులు దాడులు నిర్వహించి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ మద్యం విలువ రూ.లక్షా 50వేలుగా ఉంటుందన్నారు. మద్యాన్ని స్వాధీనం చేసుకొని డ్రైవర్ అరెస్టు చేసి మద్యం తీసు కొని ఇద్దరు వ్యక్తులను కూడ ఈకేసులో చేర్చడం జరిగిందని, ముగ్గురిపై కేసు నమోదు చేసి ఒక రిని అరెస్టు చేయడంతో పాటు వాహనాన్ని సీజ్ చేసినట్లు పోలీసులు సూచించారు. ఈ దాడుల్లో ఎస్ఐఓ సోమశేఖర్ రావు, హెడ్ కానిస్టేబుల్, రబ్బాని, గోపాల్, లింగ ప్రసాద్, రామచంద్రుడు, నరసింహారెడ్డి, హిందూమతి, తదితరులు పాల్గొన్నారు.

# కొత్తూరు సుబ్బరాయుడికి విరాళాలు

– 1.149 కి.గ్రా వెండి పడిగె – అన్నదానానికి రూ.1.50 లక్షలు


ఆలయ ఈఓకు వెండి పడిగె అందజేస్తున్న భక్తులు

**నంద్యాలఅర్బన్,మేజర్‌న్యూస్ :** ప్రముఖ శైవ క్షేత్రం లక్షలాది మంది భక్తుల ఆరాధ్య దైవమైన పాణ్యం మండలం ఎస్.కొత్తూరు గ్రామంలో వెలిసిన శ్రీ సుబ్రమణ్యేశ్వర స్వామికి వెండి పడిగె, భక్తుల సౌకర్యార్థం నిర్వహిస్తున్న అన్నదానానికి రూ.1.50 లక్షలు భక్తులు అందజేసినట్లు ఆలయ ఈఓ రామకృష్ణ తెలిపారు. కర్నూలు రాజీవ్ నగర్‌కు చెందిన బ్రహ్మేశ్వరయ్య ఆచారి కుమారుడు డా.కె.వినోద్ ఆచారి స్వామి వారు వారి ఇంటి వేల్పు కావడంతో మొక్కుబడిగా 1.149 కి.గ్రా. వెండి పడిగెను, హైదరాబాద్‌కు చెందిన కె.సుబ్బయ్య కుమారుడు రామనరసింహ అనే భక్తుడు అన్నదానానికి రూ.1.50 లక్షలు విరాళంను చెక్కు రూపంలో అందజేశారు. వీరికి ఆలయ మర్యాదలతో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శాలువాలతో సత్కరించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది సుబ్బారెడ్డి, అర్చకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బీసీ రాజారెడ్డి జన్మదిన వేడుకలు


కేక్ కట్ చేస్తున్న దృశ్యం

**బనగానపల్లెమేజర్,న్యూస్‌:** బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి జన్మదిన వేడుకలను బనగానపల్లె పట్టణంలోని ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ నంద్యాల పార్లమెంట్ వాణిజ్య విభాగం అద్యక్షులు టంగుటూరు శీనయ్య ఆధ్వర్యంలో రాజారెడ్డి జన్మదిన వేడుకలను నిర్వహించారు. కేక్ కట్ చేసి ఆనందాన్ని వ్యక్తం చేడంతోపాటు బీసీ రాజారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా టంగుటూరు శనయ్య మాట్లాడుతూ నిత్యం ప్రజల కోసం ప్రజల అభివృద్ధి కోసం పనిచేసే వ్యక్తి బీసీ రాజారెడ్డి అని తనకు చిన్ననాటి నుండి మంచి స్నేహితుడని ఇలాంటి వ్యక్తి సమాజానికి ఎంతో అవసరమని ఆయన నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వాణిజ్య విభాగం నియోజకవర్గ టీడీపీ అద్యక్షులు ఆర్.సి నాగిరెడ్డి, బాలిరెడ్డి, మల్లారెడ్డి, కైప పక్కీరారెడ్డి, తపాల దస్తగిరి, లాయర్ నాగేంద్ర రెడ్డి, ఖాదర్ బాషా, రామచంద్రా రెడ్డి, పాల్గొన్నారు.

# భోగి మంటలతో సంక్రాంతి వేడుకలు


భోగి మంటల దృశ్యం

**గడివేముల, మేజర్‌న్యూస్ :** మండలంలోని గని గ్రామంలో మాజీ ఎంపీటీసీ ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం భోగి మంటలతో సంక్రాంతి వేడుకలను గ్రామస్తులు ఘనంగా నిర్వహించుకున్నారు. తెల్లవారుజామునే ప్రజలు అందరు కలిసి ఈ భోగి మంటలను వేశారు.

**పిల్లల నెత్తిన రేగి పండ్లు :** భోగి పండుగతో సంక్రాంతి సంబరాలు మొదలవుతాయి. భోగి పండుగ సాయంత్రం సమయంలో పెద్దలు తమ ఇంట్లో ఉన్న పిల్లలకు తలపై రేగి పండ్లు వేసి దీవిస్తారు. రేగి పండ్లను పిల్లల తలపై వేయడం వల్ల పిల్లల మీద ఉన్న చెడు దృష్టి పోతుందని నమ్మకం. తల పై భాగంలో బ్రహ్మ రంధ్రం ఉంటుందని పెద్దలు చెప్తుంటారు. రేగి పండ్లను పోసి ఆ బ్రహ్మ రంధ్రంను ప్రేరేపితం చేస్తే పిల్లల్లో జ్ఞానం పెరుగుతుందని పెద్దలు చెప్తుంటారు.

# వైభవంగా లక్ష్మీ చెన్నకేశవ స్వామి కళ్యాణం

**చాగలమర్రి , మేజర్ న్యూస్ :** మండలంలోని శెట్టివీడు గ్రామంలో శ్రీలక్ష్మీ చెన్నకేశవ శ్రీదేవి భూదేవి కళ్యాణమహోత్సవము ఇంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రహ్మంగారి ఆస్థాన మఠము సిద్ధాంతి బ్రహ్మ శ్రీ కాలేపల్లి రామ బ్రహ్మచారి ఆయన శిష్య బృందం శెట్టివీడు గ్రామ ప్రజల ఆధ్వర్యంలో చెన్నకేశవ శ్రీదేవి భూదేవి నూతన పంచలోహ విగ్రహాలతో సుప్రభాత సేవ వేద పారాయణం గణపతి పూజ విశ్వచ్చేలా సర్వకూల భద్ర పూజ మండలి పూజ వింధ్య తీర్థం పంచామృతం శాంతి కళ్యాణ పూజలు నిర్వహించి అనంతరం స్వాముల వారి కళ్యాణ మహోత్సవం నిర్వహించారు అలాగే శ్రీ లక్ష్మీ చెన్నకేశవ శ్రీదేవి భూదేవి విగ్రహాల గ్రామోత్సవము గానామృతం నిర్వహించారు ఈ కళ్యాణ మహోత్సవంలో గ్రామ ప్రజలు వివిధ ప్రజలు పాల్గొని రాములవారికి ప్రత్యేక పూజలునిర్వహించారు. బాలయ్య కమిటీఆధ్వర్యంలో వచ్చిన భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.



# కాళికామాత ఆలయంలో వైభవంగా సంక్రాంతి సంబరాలు


బహుమతులు అందజేస్తున్న దృశ్యం

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ స్థానిక విశ్వరూప నగర్ శ్రీశ్రీశ్రీ కాళికామాత దేవాలయం నందు దేవాలయ కమిటీ అధ్యక్షుడు, ప్రముఖ శిల్పి దురగడ్డ రవీంద్రచారి,మహిళా కమిటీ అధ్యక్షురాలు దురగడ్డ అనురాధ, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో భోగి పండగ సందర్భంగా ప్రత్యేకంగా భోగిమంటలు నిర్వహించారు. అనంతరంముగ్గుల పోటీలునిర్వహించారు. ముగ్గుల పోటీలలో సుమారు 30 మంది మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి అతిథులు, న్యాయ నిర్ణేతలుగా ప్రభుత్వ కళాశాల వైస్‌ప్రిన్సిపల్ డా.సి గంగన్న, ప్రధాన ఉపాధ్యాయుడు జి రామకృష్ణ , ప్రవేట్ పాఠశాలల కమిటీ అధ్యక్షుడు టి.అమిర్ భాష, భారతి ఉన్నత విద్యా మందిర్ ప్రధానోపాధ్యాయురాలు నిర్మల న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. ముగ్గుల పోటీలలో మంచి ప్రతిభ కనబరిచిన వారికి ప్రథమ బహుమతి కే మహేశ్వరి రెండున్నర తులం వెండి కుంకుమ భరణి, ద్వితీయ బహుమతి కె.సుప్రజ రెండు తులాలు వెండి కుంకుమ భరణి, మూడవ బహుమతి కే మేధ. ఒక తులం 80 గ్రాములు వెండి కుంకుమ భరణి అందజేశారు. ముగ్గుల పోటీలలో పాల్గొన్న మహిళలందరికీ ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా ఆళ్లగడ్డ పట్టణ సిఐ రమేష్ బాబు హాజరయ్యారు. ఆయన కాళికామాత అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాళికామాత దేవాలయ కమిటీ వారు సంక్రాంతి సందర్భంగా సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడే విధంగా ముగ్గుల పోటీలు నిర్వహించడం శుభ పరిణామం అని అన్నారు. రాబోయే కాలంలో ఇంకా పెద్ద ఎత్తున నిర్వహించాలని అన్నారు. అధ్యాపకులు గంగన్న, ఉపాధ్యాయులు రామకృష్ణ, ప్రైవేట్ పాఠశాల నంద్యాల డివిజన్ అధ్యక్షులు అమీర్ భాష లు మాట్లాడుతూ కనుమరుగైపోతున్న సాంప్రదాయ ముగ్గుల పోటీలను నిర్వహించడంలో విశ్వబ్రాహ్మణ సంఘం ఎప్పుడు ముందుంటుందన్నారు. సంక్రాంతి మరియు ముగ్గుల విశిష్టత గురించి తెలియజేశారు. విశిష్ట అతిథులకు అతిథులకు ఆలయ కమిటీ వారు ఘనంగాసన్మానించారు. ఈకార్యక్రమంలో ఆలయ కమిటీ. మరియు మహిళా కమిటీ సభ్యులు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

# రాష్ట్రానికి పట్టిన పీడ పోవాలి.. భోగిమంటల్లో చీకటి జీవోలు దగ్ధం..


జీఓ పత్రాలను భోగిమంటల్లో దగ్ధం చేస్తున్న టిడిపి నాయకులు

**ప్యాపిలి, మేజర్‌న్యూస్‌:** నాలుగున్నర సంవత్రరకాలంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పట్టిన పీడ పోవాలని, అధికార పార్టీ ప్రజలకు వ్యతిరేకంగా తీసుకొచ్చిన చీకటి జీఓలను ప్యాపిలి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ ఎంపిటిసి రామ్మోహన్‌యాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం సంత్రాంతి పండుగ భోగిని పురస్కరించుకొని భోగి మంటల్లో జీఓలను దగ్ధం చేశారు. అదేవిధంగా ప్యాపిలి పట్టణంలోని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల, పట్టణ టిడిపి అధ్యక్షులు గండికోట రామసుబ్బయ్య, భూశెట్టి చిన్నసుంకయ్యల ఆధ్వర్యంలో జీఓ నెంబర్ 512 రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ, జీఓ పత్రాలను భోగి మంటల్లో వేసి దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పోతుదొడ్డి పుల్లారెడ్డి, ఏనుగుమర్రి రాము, ధనం మధు, బ్యాంక్ శీను, పుల్లయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగన్ తప్పుడు విధానాలను భోగి మంటల్లో దహనం


భోగి మంటల్లో పోస్టర్లను దహనం చేస్తున్న టీడీపీ నాయకులు

**నంద్యాల రూరల్, మేజర్‌న్యూస్ :** టీడీపీ నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎన్ఎండి ఫరూక్ ఆదేశాల మేరకు కీడు తొలగాలి ఏపీ వెలగాలి అనే కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో ఆదివారం భోగి సంకల్పంను టీడీపీ నాయకులు చేపట్టారు. కీడు తొలగాలి ఏపీ వెలగాలి అని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. సిఎం జగన్ గద్దెనెక్కినప్పటి నుంచి చేస్తున్న అరాచకాలు, తప్పుడు విధానాలను ఖండిస్తూ దానికి సంబంధించిన ప్లకార్డులను భోగి మంటల్లో తగలబెట్టారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలో తెలుగుదేశం జెండా ఎగరడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు జైనాబి, శ్రీదేవి, టీడీపీ నాయకురాలు విజయగౌరి, నాయకులు మల్లికార్జున, ఉప్పరి సురేష్, బోయ రామకృష్ణ, గోవింద నాయక్, జనార్ధన్, స్వామి నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే శిల్పా రవి


వాటర్ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్‌రెడ్డి

**నంద్యాల రూరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల పట్టణంలోని ఆటో నగర్ సమీపంలో ఉన్న రాజీవ్ గృహ కల్ప సముదాయం వద్ద రూ.11.30 లక్షలతో ఏర్పాటు చేసిన వాటర్ పైప్ లైన్, పంప్ హౌస్‌ను ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్‌రెడ్డి ఆదివారం ప్రారంభించారు. అదే విధంగా స్థానికంగా ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిల్పా రవి మాట్లాడుతూ పట్టణ ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించే కార్యక్రమంలో భాగంగా రాజీవ్ గృహ కల్ప సముదాయం, పరిసర ప్రాంతాల్లో నివసించే ప్రజలకు త్రాగునీటి సదుపాయం కల్పించేందుకు నూతనంగా వాటర్ పైప్ లైన్, పంప్ హౌస్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతి రోజు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నా టీడీపీ నాయకులకు కనిపించడం లేదని అన్నారు. ప్రజలకు మంచి చేసే వైసీపీ ప్రభుత్వానికి ప్రజలు మద్దతు ఇవ్వాలని కోరారు. మున్సిపల్ చైర్మెన్ మాబున్నిసా, మున్సిపల్ కమీషనర్ రవిచంద్రారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మెన్ గంగిశెట్టి శ్రీధర్, మార్కెట్ యార్డు చైర్మెన్ మహేశ్వర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భోగి పండుగ సంబరాలు

**హొళగుంద,మేజర్‌న్యూస్ :** హొళగుంద మండలంలోని మకర సంక్రాంతి పండుగను పురష్కరించుకుని ఆదివారం తెల్ల వారు జామున ఇంటి ముందర రంగుల రంగవల్లిని వేసి భోగి మంట లను మహిళలు కాల్చరు. భోగి మంటల చుట్టు తిరుగుతూ చెప్పట్లు కొడుతూ పాటలను పాడారు. అందరికిభోగభాగ్యలను ప్రసాదించాలని దేవున్ని ప్రార్థించారు. మండలం లోని గ్రామీ ణా ప్రాంతాల్లోని పండుగను అత్యంత వైభవంగా జరుపుకుంటున్నారు. సోమవారం మకర సంక్రాంతి సందర్భంగా ఇంటిల్లి పాదిగా పండుగను జరుకొనున్నారు. మూడు రోజులుగా ఈ పండుగను అత్యంత వైభవంగా జరుపుకుంటారు.



# భోగి మంటల్లో జీఓ ప్రతులు దహనం..



భోగి మంటల్లో జీఓ ప్రతులను దహనం చేస్తున్న టీడీపీ నాయకులు

ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ : భోగి పండుగ ప్రజల తలరాత మార్చాలని పట్టణ టీడీపీ నాయకులు పేర్కొన్నారు. నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం ప్రజా వ్యతిరేక జీఓలను తీసుకొస్తూ సామాన్య ప్రజలకు ఇబ్బందులకు గురి చేస్తున్న రాష్ట్ర వైసీపీ ప్రభుత్వ జీఓ ప్రతులను టీడీపీ శ్రేణులు భోగిమంటల్లో దహనం చేశారు. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ రాష్ట్రంలో నలుగున్నారేళ్లుగా తుగ్లక్ పాలన సాగుతుందని వైసీపీ ప్రభుత్వం పై ధ్వజమెత్తారు. రాష్ట్రంలో వైకాపా పాలనలో ఎవరు సంతోషంగా లేరని, మరో మూడు నెలల్లో చీకటి పాలన పోయి చంద్రన్న పాలన వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రజలకు సీఎం జగన్ ఇచ్చిన హామీలు 85 శాతం అమలు చేయకుండా ప్రజలను మోసగించారని పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధి చెందాలంటే సైకో పాలన పోయి సైకిల్ పాలన రావాలన్నారు. జరుగు ఎన్నికల్లో రాష్ట్రం తో పాటు ఎమ్మిగనూరులో టీడీపీ విజయానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కౌన్సిలర్లు రాందాస్ గౌడ్, దయాసాగర్, పార్టీ నాయకులు కొండయ్య చౌదరి,హుస్సేన్‌సాహెబ్, తురేగల్ నజీర్ అహ్మద్, సుందర్ రాజు, కలీముల్లా, రామకృష్ణ నాయుడు, కటారి రాజేంద్ర, మధుబాబు, దాదా సాహెబ్, భాస్కర్ శిల్పి, ఆంజనేయులు, చిన్న రంగన్న, మినప్ప, నాగేష్ ఆచారి, మున్నా, ఈరన్న, సోమన్న తదితరులు పాల్గొన్నారు.

# నరకాసుర పాలన అంతం కావాలి - టిడిపి

భోగి మంటల్లో ప్రజా వ్యతిరేక జీవోలు దగ్ధం



బేతంచెర్ల ,మేజర్ న్యూస్ : నియంత పాలనకు,నరకాసురుని పాలనకు ప్రజలు చరమ గీతం పాడాలని బేతంచెర్ల టీడీపీ నాయకులు ఉన్నాం ఎల్లా నాగయ్య,షేక్షవాలి చౌదరి ,పోలూరు రాఘవరెడ్డిలు అన్నారు.ఆదివారం భోగి పండుగ సందర్భంగా స్థానిక తెలుగుదేశంపార్టీ కార్యాలయం నందు తెలుగుదేశం - జనసేనా పార్టీ ల ఆధ్వర్యంలో భోగి సంకల్పం భోగి మంటల్లో ప్రభుత్వ వ్యతిరేక నిర్ణయాలు జీవోలను తగలబెట్టి ప్రజలు సుఖ సంతోషాలతోఉండాలనిఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఉన్నంచంద్రశేఖర్, ఉన్నం సుధాకర్, కాకర్ల తిరుమలేశ్ చౌదరి, జాకిరుల్ల బేగ్ మాజీ ఎంపీటీసీ, రవీంద్ర నాయక్, నారాయణస్వామి, కౌన్సిలర్స్ రామాంజనేయులు, రామ్మూర్తి, నంద్యాల మధు, వంశీకృష్ణ, టైలర్ రాముడు, వేణుగోపాల్ రెడ్డి, అంజాద్ భాష, కానాల అంజి, కిరణ్,పవన్, సాయికుమార్, పాల్గొన్నారు.

# భోగి మంటల్లో వైసీపీ జీవో కాపీలు దహనం

గోనెగండ్ల,మేజర్‌న్యూస్ : ఎన్నికల సమయంలో ప్రజలకు మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం అమలు జరుపుతామన్న జీవోలను ఇప్పటి వరకు ప్రభుత్వం అమలు జరపని జీవోల కాఫీలను గోనెగండ్ల మండల టీడీపీ నాయకులు ఆదివారం భోగి మంటల్లో జీవో కాఫీలను దహనంచేశారు.ఈ సందర్భంగా మండల టీడీపీ కన్వీనర్ నజీరాసాహెబ్, ప్రధాన కార్యదర్శి తిరుపతయ్య నాయుడు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం మాయ మాటలు చెప్పి ప్రజలకు ద్రోహం చేశారని వచ్చె ఎన్నికలలో వైసీపీ ఓడిపోవడం ఖాయమని అన్నారు. ప్రభుత్వ నిరంకుశత్వానికి వ్యతిరేఖంగా జీవో దహన కార్యక్రమం నిర్వహిస్తున్నమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మాజీ ఎంపీపీ గాజులదిన్నె హనుమంతు, చిన్ననేలటూరు నాగన్న, రంగస్వామి నాయుడు,నూరహమ్మద్, బేతలాబడేసా, భారతం రహంతుల్లా, రామాంజినేయులు, పక్కృద్దీన్, కృష్ణమనాయుడు కార్యకర్తలు పాల్గొన్నారు.



వైసీపీ ప్రభుత్వం అమలు జరపని జీవోలను భోగి మంటల్లో దహనం చేస్తున్న టీడీపీ నాయకులు

# దూసుకుపోతున్న యువ కెరటం భూమా కిషోర్ రెడ్డి



భూమా కిషోర్ రెడ్డి

ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ : ఆళ్లగడ్డ నియోజకవర్గం బిజెపి బాధ్యులు, యువ కెరటం భూమా కిషోర్ రెడ్డి దూసుకుపోతున్నారు. ఇటురాజకీయంగా,అటు సామాజిక సేవలో ఆయన అందరి కంటే ముందున్నారు. బిజెపి బాధ్యునిగా ఆళ్లగడ్డ నియోజకవర్గానికి బాధ్యతలు చేపట్టిన నాటినుండి నియోజకవర్గంలో నీ మండలాలలో పల్లె బాటలో భాగంగా గ్రామ గ్రామానికి పర్యటించి సమస్యలను తెలుసుకుని ప్రజలను ఆకట్టుకునే దిశగా వెళ్లడం జరిగింది. రాజకీయంగా ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ప్రజలను తన వైపుకు ఆకర్షించేలా చేసుకోగలిగారు. నియోజకవర్గంలో పలు సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ తన దగ్గరకు ఆర్థిక సమస్యతో వచ్చిన వారికి తన వంతు సహాయం చేసి వారికి భరోసా ఇవ్వగలుగుతున్నారు. త్వరలోనే బూత్ కమిటీలను ఏర్పాటు చేసి బూతు లెవల్లో బిజెపిని బలోపేతం చేసే విధంగా భూమా కిషోర్ రెడ్డి ముందుకు సాగుతున్నారు. రానున్న శాసనసభ ఎన్నికల్లో నియోజకవర్గంలో బిజెపి పార్టీ తరఫున శాసనసభ అభ్యర్థిగా పోటీ చేసేందుకు భూమ కిషోర్ రెడ్డి రంగం సిద్ధం చేసుకున్నారు.

# రూ. 40 లక్షలతో ముత్యాలపాడులో అభివృద్ధి పనులు



చాగలమర్రి,మేజర్ న్యూస్ : చాగలమర్రి మండలం ముత్యాలపాడు గ్రామ పంచాయతీ పరిధిలో ఆళ్లగడ్డ శాసనసభ్యులు గంగుల బిజేంద్రారెడ్డి సహకారంతో రూ.40 లక్షలతో వివిధ అభివృద్ధి పనులు చురుగ్గా సాగుతున్నాయని మండల వైయస్సార్ కాంగ్రెస్ నాయకులు సాగునీటి సంఘం అధ్యక్షులు శేష రమేష్ గ్రామ సర్పంచ్ శంకరమ్మ బాయిలు తెలిపారు. ఆదివారం వారు మాట్లాడుతూ ముత్యాలపాడు గ్రామంలో రూ.15 లక్షలు గడప గడప నిధులతో మురికి కాలువలు నిర్మిస్తున్నామన్నారు. ఇప్పటికే చాలా వరకు మురికి కాలువల నిర్మాణం పనులు పూర్తి అయ్యాయి అన్నారు. ముత్యాలపాడు మెయిన్ రోడ్డు లో మురికి కాలువన నిర్మాణం దాదాపుగా పూర్తి అయిందని అన్నారు . మరో రూ.10 లక్షలు గడపగడప నిధులు ఉపాధి హామీ కింద రూ.10 లక్షలు మొత్తం రూ.20 లక్షలతో గ్రామంలో సిమెంట్ రోడ్లు క్యాజు వేలు (చిన్న చిన్న వంతెనలు) నిర్మిస్తున్నామన్నారు. అలాగే ముత్యాలపాడు గ్రామ పంచాయతీ పరిధిలోని చక్రవర్తుల పల్లెలో గడపగడప కింద రూ.5 లక్షలు ఎం.తండాలో గడపగడప కింద మంజూరైన ఐదు లక్షల రూపాయలతో సిమెంట్ రోడ్డులు నిర్మిస్తున్నామని వారు తెలిపారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం లేకుండా సీసీ రోడ్లు మురికి కాలువలను నిర్మించడం జరుగుతున్నది అన్ని అన్నారు.



# గోనెగండ్లలో ముగ్గుల పోటీలు

గోనెగండ్ల, మేజర్ న్యూస్ : సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మండల కేంద్రమైన గోనెగండ్లలో సోమవారం చింతలాముని నల్లారెడ్డి దేవాలయం నందు దేవాలయ పీఠాధిపతుల ఆధ్వర్యంలో మండల స్థాయి ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ పోటీలు దేవాలయ ప్రాంగణం నందు నిర్వహిస్తారు. గెలుపొందిన మహిళలకు సంతూర్ సోప్ వారు బహుమతులు ప్రధానం చేస్తారు. కావున మహిళలు ఈ పోటీలలో పాల్గొనాలని నిర్వాహకులు కోరుతున్నారు. అలాగే ప్రోత్సాహక బహుమతులు కూడా ఉంటాయని తెలిపారు.

# యాగంటిపల్లెలో ముగ్గుల పోటీలు



బనగానపల్లెరూరల్,న్యూస్ః బనగానపల్లె మండల పరిధిలోని యాగంటిపల్లె గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా భోగి పండుగనుపురస్కరించుకొని గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను నిర్వహించడం జరిగింది. ఈ ముగ్గుల పోటీల లో అధిక సంఖ్యలో మహిళ లు పాల్గొని వివిధ రకాల ముగ్గులను తీర్చిదిద్దారు. గెలుపొందిన మహిళలకు మొదటి, రెండవ, మూడవ బహుమతులను ప్రదానం చేశారు.

# విష్ణు వదిలిన చక్రం బొగ్గుల దస్తగిరి

కోడుమూరు,మేజర్‌న్యూస్ : రానున్న సార్వత్రిక ఎన్నికల్లో కోడుమూరు నియోజకవర్గం అభ్యర్థి ఎంపిక విషయంలో తెలుగుదేశంపార్టి సీనియర్ నాయకులు ఎదురూరు విష్ణువర్ధన్ రెడ్డి తన అనుచరులనే ఎంపిక చెయ్యాలని పార్టి హైకమాండ్ దగ్గర వ్యూహాత్మకంగానే పావులు కదుపుతున్నారు. వైయస్సార్ కాంగ్రెస్‌పార్టి నుండి కోడుమూరు ఇన్చార్జిగా ఆదిమూలపు సతీష్ పేరు ప్రకటించగానే తెలుగుదేశంపార్టి హైకమాండ్ ఇక్కడ తమ గెలుపుగుర్రంను ఎంపికచేసే విషయంలో తీవ్రమైన కసరత్తును ప్రారంభించినట్లు తెలుస్తోంది. రాబిన్,పికె,కమిటీలు జరిపిన సర్వేలను దృష్టిలో ఉంచుకొని ఆశావాహులకు గల నాయకుల అండదండలను,పార్టీకు చేసిన సేవలను, ఆయా సామాజికవర్గాల్లోగల ప్రజాబలాన్ని,ఆర్థికస్థోమతను పరిగణలోకి తీసుకొని ఇక్కడి గెలుపుగుర్రం ఎవరో నిర్ణయించడానికి పార్టి అధిష్ఠానం పలువురి పేర్లను పరిశీలిస్తున్నట్లు సమాచారం. టికెట్ ఆశిస్తున్న ఆశావాహుల్లో గెలుపుగుర్రం ఎవరో



ఎదురూరు విష్ణువర్ధన్‌రెడ్డి

అనేవిషయంపై టిడిపి ప్రత్యేకమైన సర్వేను జరిపించిందని విశ్వసనీయవర్గాల సమాచారం. కాగా తెలుగుదేశం పార్టి అభ్యర్థిగా మీకు నచ్చిన అభ్యర్థులపేర్లపై బటన్ నొక్కండని సోషల్‌మీడియా పరంగా జరిపిన సర్వేల్లో మొదటిదఫాలో ముగ్గురి పేర్లురాగా,ఇందులో ఎక్కువశాతం వచ్చిన ఇద్దరి పేర్లు రెండోదఫా లో కొనసాగాయి. ఇందులోనుండి ఒకరిని పార్టి హైకమాండ్ అభ్యర్థిగా నిర్ణయిస్తారన్న ప్రచారం జరుగుతోంది. అత్యధికంగా బొగ్గుల దస్తగిరి పేరుపైనే నొక్కినట్లు విశ్వసనీయవర్గాల సమాచారం.

విష్ణు వదిలిన చక్రంగా బొగ్గుల దస్తగిరి : తన ప్రియతమ నాయకుడు ఎదురూరు విష్ణువర్ధన్‌రెడ్డి ఆశీస్సులతో 2024 ఎన్నికల్లో టీడీపీ యువ నాయకులుబొగ్గుల దస్తగిరి టిడిపి టికెట్‌ను ఆశిస్తున్నారు. నియోజకవర్గంలోని గ్రామాల్లో ఆయన విస్తృతంగా పర్యటించి తెలుగుదేశంపార్టి అదికారంలోకి తీసుకురావాల్సిన ఆవశ్యకత గురించి ప్రజలకు తెలియజేస్తున్నారు. పార్టి



బొగ్గుల దస్తగిరి

హైకమాండ్ నుండి టిడిపి సీనియర్ నాయకులైన ఎదురూరు విష్ణువర్ధన్‌రెడ్డికి సంకేతాలు అందడంవల్లనే నియోజకవర్గం లోని ప్రజలతో మమేకం కావడానికే బొగ్గుల దస్తగిరిని విష్ణు తన బాణంగా నియోజకవర్గంలోకి వదిలారని పలువురు భావిస్తున్నారు. దస్తగిరి ఆయా గ్రామాల్లోని నాయకులను,కార్యకర్తలను కలువడంతో తమ నాయకుడు విష్ణు వదిలిన చక్రం గ్రామాల్లో తిరుగుతోందని పలువురు చలోక్తులు విసురుతున్నారు. బొగ్గుల దస్తగిరి నియోజకవర్గంలోని వెంకటాపురం... గ్రామంలో సంక్రాంతి పర్వదినం సందర్భంగా నిర్వహించిన ముగ్గుల పోటీలల్లో విజేతలకు బహుమతులందించగా, కోడుమూరు మండలంలోని పులకుర్తి,కల్లపరి, మెరుగుదొడ్డి,ఫ్రైడొడ్డి గ్రామాల్లో, అదేవిదంగా బెల్గల్ మండలంలోని బెల్గల్,పోలకల్లు,గొల్లలదొడ్డి, బూరాన్‌దొడ్డి గ్రామాల్లో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం చేపట్టారు. తెలుగుదేశంపార్టి అదికారంలోకి రాగానే ప్రవేశపెట్టేబోయే పథకాలను ఆయన ప్రజలకు వివరిస్తున్నారు. మొత్తానికి విష్ణు వదిలిన చక్రం కోడుమూరు నియోజకవర్గంలో చక్కర్లు కొడుతుందనే ప్రచారం ఇక్కడ జోరుగా సాగుతోంది.



జి.ఓ కాపీలను దగ్ధం చేస్తున్న అంగన్‌వాడీలు

### జి.ఓ నెం.2 కాపీలను

## అంగన్‌వాడీలు భోగి మంటల వద్ద దగ్ధం

**పత్తికొండ టౌన్, మేజర్‌న్యూస్ :** అంగన్‌వాడి న్యాయమైన కోర్కెలను ప్రభుత్వం వెంటనే తీర్చాలని సీఐటీయు మండల అధ్యక్ష, కార్యదర్శులు కాశీ విశ్వనాథ్, గోపాల్‌లు డిమాండ్ చేశారు. ఆదివారం సంక్రాంతి పండుగను పురస్కరించుకొని బోగి మంటల్లో ప్రభుత్వం విడుదల చేసిన జి.ఓ నెం.2 కాపీలను నాలుగు స్తంభాల కూడలి వద్ద వారు దగ్ధం చేశారు. అనంతరం అంగన్‌వాడీలు 34వ రోజు సమ్మెనుద్దేశించి వారు మాట్లాడుతూ, అంగన్‌వాడీలు పండుగ కూడ లెక్క చేయకుండా సమ్మె చేస్తున్నారన్నారు. అంగన్‌వాడి కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ సమస్యలను పరిష్కరించలేనిపక్షంలో సీఐటీయు ఆధ్వర్యంలో ఉధ్యమాలు ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తుగ్గలి సీపీఎం కార్యదర్శి శ్రీరాములు, మద్దికెర సీఐటీయు మండల కార్యదర్శి రాముడు, అంగన్‌వాడి నాయకురాలు కాంతమ్మ, పద్మజ, షాజహాన్, అంజినమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## నందీష్ చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు



భోజనాలు ఏర్పాటు చేసిన నందీష్ ట్రస్ట్, కుటుంబ సభ్యులు

**డోన్ రూరల్, మేజర్‌న్యూస్ :** గత ఏడాది జనవరి 14వ తేదిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన నందీష్ జ్ఞాపకార్థంగా నందీష్ చారిటబుల్ ట్రస్ట్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని ట్రస్ట్ అధ్యక్షులు సి.శివప్రసాద్, ట్రస్టి శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నందీష్ మరణించిన తరువాత కుటుంబ సభ్యులందరూ తీవ్ర ఆవేదనకు గురయ్యైయ్యామని, మేము ఆర్థికంగా ఉన్న వాళ్ళం కానప్పటికి మాకు వీలైనంతలో మిత్రులు, శ్రేయోభిలాషుల సహాయ సహకారాలతో నందీష్ ట్రస్టు ద్వారా అవసరమున్న వారికి ఉపయోగపడతాయన్నారు. నందీష్ మొదటి వర్ధంతి సందర్భంగా నందీష్ ట్రస్టు ద్వారా ఆదివారం రైల్వేస్టేషన్, గుత్తిరోడ్డు, ప్రభుత్వ ఆసుపత్రి, వైయస్ఆర్ నగర్‌లోని ఆదరణ వృద్ధాశ్రమం, కాశిరెడ్డి నాయన దగ్గర వృద్ధాశ్రమం, లెప్రసీకాలనీ, అంధుల కాలనీలలో అన్నదాన కార్యక్రమం నందీష్ కుటుంబ సభ్యులు, మిత్రులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది. రాబోయే రోజులలో మాకు వీలైనంతలో నిరుపేదలకు సహాయపడుతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కిషోర్‌గౌడ్, తేజ తదితరులు పాల్గొన్నారు.

## తుగ్లక్ పాలన రెండు నెలలే : సిఐటీయు



ఎస్మాచట్టం జీఓను దగ్ధం చేస్తున్న అంగన్‌వాడి నాయకురాలు, సిఐటీయు నాయకులు

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్ :** తుగ్లక్ పాలనకు ఇక రెండు నెలలే గడువు ఉందని, రాబోయే ఎన్నికలలో వైకాపాను తరిమికొట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని సిఐటీయు పట్టణ అధ్యక్షులు నక్కిశ్రీకాంత్ అన్నారు. ఆదివారం తహశీల్దార్ కార్యాలయం ముందు ఏర్పాటు చేసిన నిరసన ధీక్షలో భోగిని పురస్కరించుకొని అంగన్‌వాడీలపై ప్రయోగించిన ఎస్మా చట్టం పత్రాలను భోగి మంటల్లో వేసి సిఐటీయు ఆధ్వర్యంలో దగ్ధం చేశారు. ఈ సందర్భంగా నక్కిశ్రీకాంత్ మాట్లాడుతూ అంగన్‌వాడీలను ఎస్మా చట్టంతో భయపెట్టాలని చూస్తే ఇక్క భయపడే వారు ఎవ్వరు లేరని, చేతనైతే వారికి జీతాలు పెంచాలని మండిపడ్డారు. ఇలాగే మొండిగా పిచ్చి తుగ్లక్ పాలన చేస్తే రెండు నెలలో ప్రజాక్షేత్రంలో నీ ప్రభుత్వాన్ని దగ్ధం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేధిక జిల్లా కార్యదర్శి మాణిక్యంశెట్టి, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి నక్కి హరి, ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్ష , కార్యదర్శులు మహబూబ్‌భాష, జె.అశోక్, అంగన్‌వాడి నాయకురాలు సులోచన, రమ్మద్వి, సుమలత, జయమ్మ, కృష్ణవేణి, నాగమణి, జ్యోతి, లావాణ్య, అంగన్‌వాడి టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

## ప్రభుత్వం అప్రజాస్వామిక విధానాలు మానుకోవాలి : యుటిఎఫ్

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్:** పెండింగ్‌లో ఉన్న ఉద్యోగ, ఉపాధ్యాయుల రూ.18,96,000కోట్లను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఏపి యుటిఎఫ్ ఆధ్వర్యంలో విజయవాడ పట్టణంలో శాంతియుతంగా ధర్నా చేపడుతున్న యుటిఎఫ్ కార్యకర్తలను, ఉపాధ్యాయులను అరెస్ట్ చేసి అక్రమంగా పోలీసుస్టేషన్‌కి తరలించిన ప్రభుత్వ వైఖరి నశించాలని యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి సుబ్బరాయుడు అన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ దమనకాండను నిర సిస్తూ యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఆదివారం డోన్ పట్టణంలో యుటిఎఫ్ మండల నాయకులు పత్రికల్లో వచ్చిన పేపర్ క్లిప్పులను భోగి మంటల్లో దహనం చేశారు. అనంతరం రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు వెంకటసుబ్బారెడ్డి, పూర్వ జిల్లా గౌరవ అధ్యక్షులు బాబు, జనవిజ్ఞాన జిల్లా ప్రధాన కార్యదర్శి మాణిక్యంశెట్టి, సహధ్యక్షులు రామమూర్తిలు మాట్లాడుతూ ఆర్థిక బకాయిలను చెల్లించాలని యుటిఎఫ్ ఆధ్వర్యంలో 3 దశల్లో పోరాటాలు చేయడం వల్లనే ఈరోజు ఉపాధ్యాయులకు భవిష్య నిధి రుణాలు చెల్లించడం జరిగిందని, అయితే మిగిలిన ఆర్థిక బరాయిల చెల్లింపు సంగతి ఏమిటని వారు



పత్రికలో వచ్చిన క్లిప్పులను దహనం చేస్తున్న యుటిఎఫ్ నాయకులు

ప్రశ్నించారు. ఏపిజిఎల్ఐ, పిఆర్‌సి, డిఏ తదితర అన్ని బకాయిల చెల్లించేంతవరకు పోరాటం కొనసాగుతుందని హెచ్చరించారు. 12వ పిఆర్‌సి విధివిధానాలు విడుదల చేయాలని, 30శాతం మధ్యంతర భృతి వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. పిఆర్‌సి విషయంలో కాలయాపన తగదని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు సంజీవరెడ్డి, సహధ్యక్షురాలు శంషాద్‌బేగం, ప్రసాద్, లక్ష్మిదేవి, సర్వజ్ఞమూర్తి, రమేష్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## కీడు తొలగాలి... ఏపి వెలగాలి

### ప్రజావ్యతిరేక జీవోలను భోగి మంటల్లో తగలబెట్టిన ధర్మారం మన్నె సుబ్బారెడ్డి



జీవోలను భోగి మంటల్లో తగలబెడుతున్న ధర్మారం మన్నె సుబ్బారెడ్డి, నాయకులు

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్ :** సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఆదివారం భోగి సందర్భంగా పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీల ఆధ్వర్యంలో కీడు తొలగాలి....ఏపి వెలగాలి అంటూ ప్రజావ్యతిరేక జీవోలను డోన్ నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మారం మన్నె సుబ్బారెడ్డి తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి భోగి మంటల్లో వేసి తగులబెట్టారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టిడిపి సలహదారుల కమిటీ అధ్యక్షులు మురళీకృష్ణగౌడ్, మండల, పట్టణ టిడిపి అధ్యక్షులు సలీంద్ర శ్రీనివాసులుయాదవ్, చాటకొండ శ్రీనివాసులు, నియోజకవర్గ టిడిపి యువనేతలు ధర్మారం మన్నె గౌతమ్‌రెడ్డి, ధర్మారం మన్నె భరత్‌రెడ్డి, నంద్యాల జిల్లా టిడిపి కార్యదర్శి అబ్బిరెడ్డిపల్లె గోవిందు, జనసేన బ్రహ్మం, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి ఎల్ఐసి శ్రీరాములు, పట్టణ టిడిపి ప్రధాన కార్యదర్శి మహమ్మద్‌రఫీ, కన్నపకుంట మధుసూదన్‌రెడ్డి, కొచ్చెర్వు రామాంజినేయులు, పాల రాజు, కేబుల్ కిరణ్, చనుగొండ్ల కాశీ, గుండాల జగన్, మాబుహుస్సేన్, వినయ్‌చౌదరి, కేబుల్ మురళీ, తాడూరు వీరాంజి, షేక్షా, బ్రహ్మం, అర్జున్, వసీం, తెలుగుయువత నాయకులు, మండల, పట్టణ నాయకులు పాల్గొన్నారు.

### 34వ రోజుకు చేరుకున్న

## అంగన్‌వాడీల నిరసన దీక్షలు

**నంద్యాల రూరల్, మేజర్‌న్యూస్ :** అంగన్‌వాడీలు తమ న్యాయమైన డిమాండ్‌ల సాధన కోసం నంద్యాల పట్టణంలో చేపడుతున్న నిరసన దీక్షలు ఆదివారంతో 34వ రోజుకు చేరుకున్నాయి. భోగి సందర్భంగా భోగి మంటలు కాదు మా ఆకలి కేకలను ప్రభుత్వం అర్థం చేసుకుని డిమాండ్‌లను పరిష్కరించాలని అంగన్‌వాడీలు ధ్వజమెత్తారు. అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి నిర్మలమ్మ మాట్లాడుతూ పండుగ రోజున అంగన్‌వాడీలను రోడ్లపై కూర్చోబెట్టిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. మా జీతాలు పెంచమంటే ఆర్థిక సమస్యలు అని చెప్పిన ప్రభుత్వం మంత్రులు, సలహాదారులకు నెలకు రూ.లక్షల జీతాలు ఎలా ఇస్తున్నారని ప్రశ్నించారు. అంగన్‌వాడీలపై ప్రయోగించిన ఎస్మా జీవో ప్రతులను, షోకాజు నోటీసులను, సిఎం జగన్మోహన్‌రెడ్డి, మంత్రులు సజ్జల రామకృష్ణారెడ్డి, బొత్స సత్యనారాయణ పోస్టర్లను భోగి మంటల్లో వేసి ప్రభుత్వం తీరును ఎండగట్టారు. ఎస్మా చట్టాలకు భయపడమని అన్నారు. వెంటనే అంగన్‌వాడీల డిమాండ్‌లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ కార్యదర్శి సునీత, జిల్లా సహాయ కార్యదర్శి నాగరాణి, రాధాకృష్ణ, వరలక్ష్మీ, నాగమ్మ, తదితరులు పాల్గొన్నారు.



నిరసనలు చేస్తున్న అంగన్‌వాడీలు

### శాంతిభ్రదతలను కాపాడటంలో

## ఎస్సై సేవలు అభినందనీయం

### వినియోగదారుల రక్షణ సంఘం అధ్యక్షులు ఏఈ.నాగరాజు

**డోన్, మేజర్‌న్యూస్:** డోన్ అర్బన్ పరిధిలో ప్రజల శాంతిభద్రతలను కాపాడటంలో పట్టణ ఎస్సై శరత్‌కుమార్‌రెడ్డి సేవలు అభినందనీయమని వినియోగదారుల రక్షణ సంఘం అధ్యక్షులు ఏఈ.నాగరాజు అన్నారు. స్వామి వివేకానంద వారోత్సవాలలో భాగంగా డోన్ పట్టణ ఎస్సై శరత్‌కుమార్‌రెడ్డికి ఆదివారం స్థానిక ఎస్సై కార్యాలయం నందు స్వామి వివేకానంద చిత్రపటాని బహుకరించారు. ఈ కార్యక్రమంలో వినియోగదారుల రక్షణ సంఘం గౌరవ అధ్యక్షులు మల్లికార్జునస్వామి, డోన్ తాలూకా వినియోగదారుల రక్షణ సంఘం మహిళా అధ్యక్షురాలు వనం లక్ష్మిదేవి, వినియోగదారుల రక్షణ సంఘం నాయకులు పట్టణ అధ్యక్షుడు దూదేకుల సిద్ద తదితరులు పాల్గొన్నారు.

## 200ల మంది టీడీపీని వీడి వైసీపీలో చేరిక



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్‌రెడ్డి

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని 40వ వార్డుకు చెందిన 200ల మంది ప్రజలు టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్‌రెడ్డి కండువా కప్పి వారికి స్వాగతం పలికారు. పార్టీలో చేరిన అల్తాఫ్, కుటుంబ సభ్యులు, మిత్ర బృందంతో ఎమ్మెల్యే మాట్లాడుతూ మనమంతా ఒకే కుటుంబంగా ఉంటూ పార్టీ బలోపేతానికి కృషి చేద్దామని అన్నారు. రాబోయే ఎన్నికల్లో వైసీపీ విజయం కోసం పని చేయాలని అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పార్టీలకు అతీతంగా అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందిస్తున్నారని అన్నారు. నంద్యాల పట్టణంలో మెడికల్ కళాశాల ఏర్పాటు చేసిన ఘనత జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ప్రతి పేదవాడికి ఉచిత వైద్యం అందించాలనే లక్ష్యంతో ఆరోగ్య సురక్ష క్యాంపులను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. వైసీపీలోని ప్రతి ఒక్కరు గర్వపడేలా అభివృద్ధి కార్యక్రమాలు చేశామని అన్నారు. గత 20 సంవత్సరాలుగా శిల్పా కుటుంబం నంద్యాల ప్రజలకు సేవలు అందిస్తుందని అన్నారు. మూడు సార్లు ఎమ్మెల్యేగా మా కుటుంబానికి అవకాశం కల్పించారని అన్నారు. కులమతాలకు అతీతంగా శిల్పా సేవా సమితి ద్వారా ఎన్నో సంవత్సరాలుగా సేవలు అందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్పీడిసిఎల్ డైరెక్టర్ శశికళారెడ్డి, గంగిశెట్టి శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

## పెండేకల్లు, రామకొండలో ఇంటింటికి అయోధ్య అక్షింతలు

**తుగ్గలి, మేజర్‌న్యూస్:** తుగ్గలి మండల పరిధిలోని పెండేకలు, రామకొండ గ్రామాల్లో అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలను ఇంటింటికి అందజేశారు. రాముల దేవాలయంలో అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలకు పూజలు నిర్వహించి మేళతాళాలతో ఇంటింటికి వెళ్లి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన అట్లా బసిరెడ్డి, అట్లా దివాకర్‌రెడ్డి మాట్లాడుతూ జనవరి 22వతేదీన అయోధ్యలో రాముల దేవాలయం ప్రారంభోత్సవం అవుతుందని, అందువల్ల ఆరోజున గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రతి ఒక్కరూ అక్షింతలు ఇంట్లో లేదా దేవాలయాల్లో ఉండే దేవతా మూర్తులపై వేసి పూజలు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెండేకల్లు గ్రామస్తులు పాల్గొన్నారు.



అక్షింతలు పంపిణీ చేస్తున్న దృశ్యం

## ఘనంగా భోగి వేడుకలు



ముగ్గులు వేస్తున్న చిన్నారులు

**తుగ్గలి, మేజర్‌న్యూస్:** మండలంలోని అన్ని గ్రామాల్లో ఆదివారం భోగీ పండుగను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. పండుగ సందర్భంగా పట్టణాల్లో ఉండే వారంతా తమ సొంత గ్రామాలు, పల్లెలకు చేరుకోవడంతో గ్రామాల్లో సందడి కనిపించింది. ఉదయాన్నే తమ ఇళ్ల వద్ద భోగీ మంటలు వేసి పండుగను ప్రారంఇంచారు. ఇంటి ముందు ముగ్గులు వేసి గొబ్బెమ్మలను పెట్టి పూజలు నిర్వహించారు. గంగిరెద్దులు, హరిదాసు రావడంతో ప్రజలు దానాలు చేసి పూజలు చేశారు.

## అధిష్టానం ఆదేశిస్తే పోటీ చేస్తా

### – మాజీ ఎంపిపి నాగరత్నమ్మ

**పత్తికొండటౌన్, మేజర్‌న్యూస్:** అధీష్టానం ఎమ్మెల్యే సీటు కేటాయిస్తే పోటీ చేస్తామని వైఎస్సార్సీపి నాయ కురాలు నాగరత్నమ్మ పేర్కొన్నారు. ఆదివారం ఆమె స్వగృహంలో కార్యకర్తలతో విలేకరుల సమావేశం లో నాగరత్నమ్మ, రామచంద్రరెడ్డిలు మాట్లాడుతూ, జగనన్న ఆదేశాలకు అనుగుణంగా పని చేశామన్నారు. పత్తికొండ నియోజకవర్గం ప్రజలు అభీష్ట మేరకు ఎమ్మెల్యేగా పోటీ చేస్తామన్నారు. గతంలో మా తండ్రి ఎస్వీ సుబ్బారెడ్డి మంత్రిగా అధికారంలో ఉన్న కాలంలో పత్తికొండ నియోజకవర్గంలో అభివృద్ధి చేశామన్నారు. వైఎస్సార్ పార్టీ ఏర్పడినప్పటి నుండి పార్టీ కోసం ఎంతో కష్టపడ్డామన్నారు. జగనన్న మాట ఇచ్చారని ఖచ్చితంగా పత్తికొండ ఎమ్మెల్యే సీటు మాకే కేటాయిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అధికార ప్రతినిధి శ్రీరంగడు, మాజీ సర్పంచు సోమశేఖర్, కృష్ణారెడ్డి, దామోదరాచారి, పల్లె ప్రతాప్‌రెడ్డి, కొమ్ము నెట్టేకల్లు పాల బాష, మధు, విశ్వం, కేశవరెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, హరీష్‌రెడ్డి, మస్తాన్ వలి, బొరుగుల బట్టి బాలారెడ్డి, వార్డు మెంబర్లు సుంకన్న, శేక్షావలి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ ఎంపిపి నాగరత్నమ్మ, రామచంద్రరెడ్డి దంపతులు

## పిఆర్ ఎగ్జిబిషన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే



ఎగ్జిబిషన్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్‌రెడ్డి

**నంద్యాలఅర్బన్, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని ఎస్‌పిజి గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన పిఆర్ ఎగ్జిబిషన్‌ను ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్‌రెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణ వాసులకు ఆహ్లాదకర వాతావరణంను కల్పిస్తూ ప్రత్యేకంగా తాజ్‌మహల్ మోడల్‌ను ఏర్పాటు చేసి ఆకర్షవంతంగా తీర్చిదిద్దిన నిర్వాహకులు ప్రభాకర్‌ను అభినందించారు. పట్టణ ప్రజలు ఎగ్జిబిషన్‌ను సందర్శించి ఆనందంగా గడపాలని ఎమ్మెల్యే అన్నారు.

### సిద్ధేశ్వరస్వామి దేవాలయంలో

## వైభవంగా ముగిసిన ధనుర్మాస పూజలు

**హొళగుంద, మేజర్‌న్యూస్ :** హొళగుంద కొండ గుహలో వెలసిన శ్రీ సిద్ధేశ్వరస్వామి దేవాలయంలో నెల రోజుల పాటు నిర్వహించిన ధనుర్మాస పూజలు ఆదివారం వైభవంగా ముగిశాయి.నెల రోజుల పాటు స్వామి వారి దేవాలయంలో భక్తులు తెల్ల వారి జామున రుద్రాభిషేక పూజలు భక్తిశ్రద్దలతో చెయించారు.వేద పండితులు రేణుకా రాధ్య స్వామి వేదమంత్రాలను చదవడంతో స్వామి వారి ప్రతిమకు భక్తులు అభిషేక పూజలు చెసారు.ఆదివారం చివరి రోజు కావడంతో స్వామి వారికి అభిషేకం,ఆకుల అలంకరణ, మహమంగళారతి పూజలను విశేషంగా నిర్వహించారు. వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలతో పాటు అన్నప్రసాదం ఏర్పాటు చేశారు.



ఆకుల అలంకరణలో శ్రీ సిద్దేశ్వరస్వామి

## దేవరగట్టులో ప్రత్యేకంగా పూజలు చేయించిన విరుపాక్షి

★ విరుపాక్షిని సత్కరించిన వైసీపీ నాయకులు కార్యకర్తలు

**హొళగుంద, మేజర్‌న్యూస్ :** హొళగుంద మండలం దేవరగట్టు మాళమల్లేశ్వరస్వామి దేవాలయం ప్రసిద్ధ శైవ క్షేత్రం.ఆదివారం స్వామి వారి వారం కావడంతో వైసీపీ ఆలూరు సమన్వయ కర్త బి.విరుపాక్షి తెల్లవారి జామున బ్రహ్మ ముహూర్తంలో ప్రత్యేకంగా పూజలు చేయించారు. స్వామి వారికి పురోహితులు గిరిస్వామి, మనోహర్‌స్వామి ద్వారా వేదామంత్రాలతో దేవాలయంలో కూర్మావతారంలో వెలసిన మల్లేశ్వరస్వామికి ఆయన రుద్రాభిషేక పూజలు చేశారు. స్వామి వారిని దర్శించుకున్నారు.అర్చకులు బిల్వార్చన పుష్పార్చన, మహామంగళారతి పూజలు చేశారు.స్వామి వారికి పూల, ఆకుల ఆలకరణం చేశారు.అమ్మ వారికి కుంకుమ, బండారు అర్చన పూజలు చేశారు.తీర్థప్రసాదాలు అందించారు. ఈ సందర్భంగా విరుపాక్షికి నాయకులు, కార్యాకర్తలు ఘనంగా సత్కరించి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. కార్యాక్రమంలో నాయకులు లోకనాథ్, దోడ్డబసప్ప, దరగప్ప, రవిస్వామి, గిరి, వెంకటేశ్ కార్యాకర్తలు పాల్గొన్నారు.



మాళమల్లేశ్వరస్వామికి పూజలు చేయిస్తున్న ఆలూరు సమన్వయ కర్త విరుపాక్షి



దేవాలయంలో పార్టీ నాయకులు,కార్యాకర్తలతో విరుపాక్షి

## ఘనంగా శోభన్‌బాబు 88వ జయంతి వేడుకలు



కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

**నంద్యాల రూరల్, మేజర్‌న్యూస్ :** సినీ నటుడు శోబన్‌బాబు 88వ జయంతి వేడుకలను శోబన్‌బాబు సేవా సమితి నంద్యాల ప్రెసిడెంట్ అన్నయ్య, సెక్రటరీ దాసరి చింతలయ్య ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. శోబన్‌బాబు జయంతి సందర్భంగా పట్టణంలోని కార్యాలయంలో కేక్ కట్ చేసి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతల మోహన్‌రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా చింతల మోహన్‌రావు మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా సోగ్గాడిగా గుర్తింపు పొంది ప్రజల్లో చిరస్థాయిగా నిలిచిపోయి ఎందరికో స్పూర్తిగా నిలిచిన గొప్ప వ్యక్తి శోబన్‌బాబు అన్నారు. శోబన్‌బాబు నటించిన స్వయంవరం, దేవత, మంచి మనస్సులు, సోగ్గాడు, జీవన జ్యోతి, మొదలగు చిత్రాలు ఎంతగానో ప్రజాదరణ పొందాయని అన్నారు. శోబన్‌బాబును అందరూ ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జానకిరామ్, విజయబాబు, లక్ష్మయ్య, దస్తగిరి, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## 2008 – 2009 పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**కొలిమిగుండ్ల, మేజర్‌న్యూస్ :** కొలిమిగుండ్ల మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2008 – 2009 సంవత్సరంలో 10వ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు 2024వ సంవత్సరానికి గాను 15 సంవత్సరములోకి అడుగుపెడుతున్న సందర్భంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం బెలుం గుహల వద్ద నిర్వహించడం జరిగింది. భోగి మంటలు వేసి ఈ కార్యక్రమం మొదలు పెట్టారు. ఈ సమ్మేళన కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు తమతమ ఫ్యామిలీలతో రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ దళిత సమాఖ్య రాయలసీమ జిల్లాల ప్రచార కార్యదర్శి తుడుం వంశీ మాట్లాడుతూ చదువుకున్న రోజుల్లో జరిగిన సన్నివేశాలు గుర్తు చే శారు. నా మిత్రులు 15 సంవత్సరాలలో ఎంతో ఉన్నతస్థాయిలో ఉండడాన్ని చూసి సతోషం వ్యక్తం చేశారు. అలాగే కార్యనిర్వహుడు గూడూరు శివరామిరెడ్డి మాట్లాడుతూ పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి వచ్చిన తోటి విద్యార్థులకు పత్రికా విలేకరులకు కృతజ్ఞతలు తెలిపి విందు భోజనం చేశారు.



పూర్వ విద్యార్థుల సమ్మేళనం గ్రూపు ఫోటో



పోటీల్లో గెలుపొందిన విజేతలు

## బ్యాడ్మింటన్ పోటీలు విజయవంతం

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** నంది ఫైప్స్ బ్యాడ్మింటన్ అకాడమీలో నంద్యాల జిల్లా స్థాయి బ్యాడ్మింటన్ ఓపెన్ మెన్ డబుల్స్, 40 ప్లస్ పురుషుల డబుల్స్ టోర్నమెంట్ విజయవంతంగా ముగిసింది. గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న ఈ టోర్నమెంట్‌లో ఆదివారం బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమం జరిగింది. పట్టణ, గ్రామాలకు చెందిన వందికి పైగా క్రీడాకారులు ఈ టోర్నమెంట్‌లో పాల్గొన్నారు. ఈ టోర్నమెంట్‌ను నంది గ్రూప్ ఆఫ్ కంపెనీస్ డైరెక్టర్ సుజల ప్రారంభించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కోచ్ నాగార్జున, నిర్వాహ కులు ఆంజనేయులు, చైతన్యరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

### అంగన్‌వాడీల ఆధ్వర్యంలో

## భోగి మంటల కార్యక్రమం

**దొర్నిపాడు, మేజర్‌న్యూస్ :** అంగన్‌వాడీ వర్కర్స్ మరియు హెల్పర్ల ఆధ్వర్యంలో మండల కేంద్రమైన దొర్నిపాడు తహశీల్దార్ కార్యాలయం వద్ద ఆదివారం ధర్నా నిర్వహించి అనంతరం భోగి మంటల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ వర్కర్స్ మరియు హెల్పర్స్ మండల అద్యక్షులు ఉదయలక్ష్మీ , మాధవీలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీలను గొంతు నొక్కేందుకు తెచ్చిన జి.వొ నెం. 2 జిరాక్సు కాపీలను భోగి మంటల్లో దగ్ధం చేశారు. సి.ఐ.టి.యు జిందాబాద్ అంగన్‌వాడీ వర్కర్లు హెల్పర్ల ఐక్యత వర్థిల్లాలని సి.ఎం జగన్ డౌన్‌డౌన్ అంటూ నినాదాలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ 33రోజులు అంగన్‌వాడీలు నిరసన వ్యక్తం చేస్తున్నా ముఖ్యమంత్రి కనీసం స్పందించడం లేదని ఆయన దృష్టికి తీసుకెల్లే నాథుడే లేడా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ న్యాయమైన కోరికలను వెంటనే తీర్చాలని ప్రభుత్వం కక్షపూరిత చర్యలు మానుకోవాలని ఎస్మా చట్టాన్ని ప్రయోగించడం ఎంత వరకు సమంజసమని సూపర్‌వైజర్ల ద్వార వి.ఆర్.ఒల ద్వార అంగన్‌వాడీలకు నోటీసులు పంపించడం ఈ ప్రభుత్వం యొక్క దుర్మార్గమైన చర్య అని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సి.ఎం జగన్ మోహన్ రెడ్డి స్పందించి తమ న్యాయమైన కోరికలను తీర్చాలని లేకపోతే ఎలాంటి బెదిరిపులకు భయపడబోమని సమస్యలు తీర్చేంత వరకు నిరసనలు చేస్తుంటామని వారన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్ మరియు హెల్పర్స్ యూనియన్ అద్యక్షులు ఉదయలక్ష్మి, మాధవి,టీచర్స్ వెంకట సుబ్బమ్మ, తులసమ్మ, సరోజినిబాయి, అరుణ కుమారి, లక్ష్మీదేవి, రమాదేవి, మంజుల, దానమ్మ, ఈశ్వరమ్మ, సుశీల, విజయలక్ష్మీ, మహాలక్ష్మీ, శారద, రాజేశ్వరీ, మల్లేశ్వరీ, లావణ్య, సుభాషిని, మార్తమ్మ, జ్ఞానమ్మ, లీలావతమ్మ, ఉమాదేవి, పద్మావతీలు పాల్గొన్నారు.



భోగి మంటల ద్వార తమ నిరసన తెల్పుతున్న అంగన్‌వాడీలు

# గ్రామస్తులకు, రైతులకు ఇబ్బందులు లేకుండా అనుమతులు ఇవ్వండి


గ్రామ సమీపంలో ఉన్న పాతర్లమిట్ట


పనులను అడ్డుకున్న గ్రామస్తులు, రైతులు

**ప్యాపిలి, మేజర్‌న్యూస్‌:** మండల పరిధిలోని వెంగళాంపల్లె గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 371లో గతంలో కొంత పొలాన్ని ప్రజల వ్యవసాయ సాగుకై కొంతమంది రైతులకు పట్టాలు ఇవ్వడం జరిగింది. అయితే అదే సర్వే నెంబర్ 371లో మరికొంత భూమి మిగిలి ఉంది. ఈ ప్రాంతాన్ని పాతర్లమిట్టగా గ్రామస్తులు, రైతులు పిలుస్తారు. గ్రామం నుంచి రైతులు, గ్రామ పశువులు, గొర్రె మందలు అన్ని గ్రామం వదిలి మేత మేయడానికి పాతర్లమిట్ట మీదుగా దారి ఉందన్నారు. ఈ దారిపై వెళ్ళి పశువులను మేపుకొని రావాలి అలాగే వెంగళాంపల్లె గ్రామం నుండి రైతులు అందరూ కొండ వెనుక ఉన్న వంద ఎకరాలకు పైగా సాగు పొలం ఉంది. ఈ పొలాలకు వెళ్ళు రైతులు సర్వే నెంబర 371 పాతర్లమిట్ట మీదుగా వెళ్ళాలి. గ్రామానికి సంబందించిన పశువులు, గొర్రెలు వర్షాకాలంలో వర్షాలు అధికంగా వచ్చినప్పుడు గొర్రెల కాపర్లు అందరూ కూడా వాళ్ళ జీవనాధారమైన గొర్రెలేనని సర్వే నెంబర్ 371 పాతర్లమిట్ట పైన వర్షాలు వచ్చినప్పుడు అనువైన స్థలం అని, అక్కడే గొర్రెల కాపర్లు ఉండటానికి దొడ్లను ఏర్పాటు చేసుకొని జీవనం సాగిస్తుంటారు. అలాంటి వెంగళాంపల్లె గ్రామ ప్రజలకు ఉపయోగపడే ఈ ప్రాంతాన్ని కొంతమంది అక్రమించాలని చూస్తున్నారని, ఇది ఆక్రమణకు గురికాకుండా వెంగళాంపల్లె గ్రామ ప్రజలకు, రైతులకు, గొర్రెల కాపర్లకు ఇబ్బంది కలగకుండా చూడాలని మండల, జిల్లా స్థాయి అధికారులను గ్రామ ప్రజలు ఆదివారం వేడుకున్నారు. ఈ సందర్భంగా భూమి ఆక్రమించుకొని యంత్రాల సాయంతో చదును చేస్తున్నారన్న సమచారం అందుకున్న గ్రామస్తులు, రైతులు పనులను అడ్డుకున్నారు. దీంతో ఎటువంటి గొడవ తలెత్తకుండా ప్యాపిలి ఎస్సై తన సిబ్బందితో అక్కడికి చేరుకొని ఎటువంటి ఘర్షణ వాతావరణం చోటుచేసుకోకుండా ప్రజలను, రైతులను శాంతింపజేశారు. అదేవిధంగా రాబోయే రోజులలో కూడా సర్వే నెంబర్ 371 ప్రభుత్వ భూమిని మరి ఎవ్వరికి ఇవ్వకుండా, హక్కు కలగకుండా ప్రభుత్వ భూమిని కాపాడాలని గ్రామప్రజలు, రైతులు కోరారు.

గ్రామ సర్పంచ్ కొండాపురం రంగస్వామి కుమారుడు ఆర్మీలో ఉద్యోగం చేస్తున్నాడు. ఆర్మీ వారికి ఉద్యోగం నుండి రిటైర్డ్ అయిన తరువాత వారికి కొంత భూమిని సొంత గ్రామంలో ప్రభుత్వం కేటాయిస్తుంది. అందులో భాగంగానే గ్రామానికి సమీపంలో ఉన్న పాతర్లమిట్ట వద్ద ప్రభుత్వం భూమిని కేటాయించింది. అయితే ఆ భూమిని రైతులకు, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులకు గురికాకుండా చదును చేసుకుంటుంటే కొంతమంది కావాలనే అడ్డుకుంటున్నారని సర్పంచ్ కొండాపురం రంగస్వామి ఆరోపిస్తున్నారు.

# నిరుద్యోగ యువత కోసం ప్రత్యేకంగా జాబ్‌మేళా: టీజీ భరత్



పోస్టర్ ఆవిష్కరిస్తున్న టీజీ భరత్

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి :** కర్నూలులో ఉన్న నిరుద్యోగ యువత కోసం ప్రత్యేకంగా జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి టీజీ భరత్ తెలిపారు. ఆదివారం మౌర్య ఇన్‌లో ఆయన జాబ్‌మేళాకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం టీజీ భరత్ మాట్లాడుతూ నిరుద్యోగులు రోజురోజుకు పెరిగిపోతున్నారన్నారు. తమ కంపెనీలో వేలాదిమందికి ఉపాధి కల్పించాని, అయినప్పటికీ ఉద్యోగం కావాలంటూ తన వద్దకు రోజుకు 10దాకా దరఖాస్తులు వస్తున్నాయన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని 18కంపెనీలతో మాట్లాడి ఈ నెల 24 మౌర్య ఇన్‌లో ప్రత్యేక జాబ్‌మేళానిర్వహిస్తున్నట్లు తెలిపారు. తెలుగుదేశం పార్టీ గెలిస్తే యువకు మంచి భవిష్యత్తు ఉంటుదన్నారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు నాగరాజుయాదవ్, హెచ్‌డీఆర్‌యూ సభ్యులు శివ, జనార్ధన్, రాజశేఖర్, ఈశ్వర్, శ్రీను, పరమేష్, శ్రీనాథ్, భరత్, కుమార్, ధను, రాజు, రమేష్, మధు, సాయి పాల్గొన్నారు.

# ఘనంగా భోగి వేడుకలు

ఆలయాల్లో పూజలు చేసిన కోట్ల సూర్య ప్రకాష్‌రెడ్డి


గొరంట్లలో లక్ష్మీ మాధవ స్వామి సన్నిధిలో కోట్ల


పూజలు నిర్వహిస్తున్న కోట్ల

**కోడుమూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని ప్రజలు బోగి వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. బోగి మంటలతో,కల్లాపి ముగ్గులతో సంబరంగా జరుపుకున్నారు. టిడిపి జాతీయ ఉపాధ్యక్షులు కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి లద్దగిరి గ్రామంలోని శ్రీ రామదాసుస్వామి గుడిలో అదేవిదంగా, గోరంట్ల గ్రామంలో వెలసిన శ్రీలక్ష్మి మాధవస్వామి దేవాలయంలో,వెంకటగిరి గ్రామంలోని వెంకటగిరి గ్రామంలోని శ్రీ గిడ్డాంజనేయస్వామి లను దర్శించుకొన్నారు. దేవాలయాల్లోని పురోహితులు ప్రత్యేకమైన పూజలు జరిపారు. కొత్తసంవత్సరంలో ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లాలను కోరుకున్నారు.

# సంస్కృతి, సంప్రదాయాలను ప్రోత్సహించడంలో వాసవి సేవాదళ్ ముందుంటుంది

- యువ పారిశ్రామికవేత్త టీజీ భరత్








**కర్నూల్ స్పోర్ట్స్ మేజర్ న్యూస్ :** భారతదేశ సంస్కృతి సంప్రదాయాలను ప్రోత్సహించడంలో వాసవి సేవాదళ్ ఎల్లప్పుడూ ముందుంటుందని యువ పారిశ్రామికవేత టీజీ భరత్ అన్నారు. ఆదివారం కర్నూలు నగరంలోని వెంకటరమణ కాలనీలో ఉన్న వెంకటేశ్వర కళ్యాణమండపం నందు వాసవి సేవా ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమానికి టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు, ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు నాగేల్ల రాజగోపాల్,ఆర్యవైశ్య ప్రముఖులు ఇల్లూరులక్ష్మయ్య,లగేశెట్టివిశ్వనాథం,జయంతివెంకటేశ్వర్లు, మహిళ నాయకురాలు జ్ఞానేశ్వరి, వాసవి సేవాదళ్ అధ్యక్ష, కార్యదర్శులు పాలూరు కిషోర్ లగిశెట్టి కిషోర్, సోమిశెట్టి నవీన్ లు హాజరై టిజి భరత్‌తో కలిసి జ్యోతి ప్రయోజనాలు చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. టీజీ భరత్ మాట్లాడుతూ సేవా కార్యక్రమాలలో వాసవి సేవా దళ్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రధాన భూమికను పోషిస్తున్నారు అన్నారు. సంస్కృతి సంప్రదాయాలకు అనుగుణంగా ప్రతి సంవత్సరం సంక్రాంతి సంబరాలను నిర్వహించడం అభినందనీయం అన్నారు. సోమిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా వాసవి సేవల ఆధ్వర్యంలో నిర్విరామంగా సంక్రాంతి సంబరాలు నిర్వహించి అందరి మనులను పొందడం ఆనందదాయకమన్నారు. అంతకుముందు చిన్నారులకు భోగి పండ్లు పోశారు అనంతరం గంగిరెద్దులు చేసిన విన్యాసాలతో పాటు చిన్నారులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో వాసవి సేవాదళ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా సినీనటుడు శోభన్‌బాబు జన్మదిన వేడుకలు

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** సినీ నటుడు శోభన్‌బాబు సేవ సమితి ఆధ్వర్యంలో శోభన్‌బాబు 88వ జన్మదిన వేడుకలను ఆదివారం కర్నూలు నగరంలో ఘనంగా నిర్వహించారు. గాంధీనగర్ వద్ద ఏర్పాటు చేసిన శోభన్‌బాబు విగ్రహానికి కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్, సుధాకర్, రైల్వే ప్రసాద్ పూలమాలలేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్ మాట్లాడుతూ శోభన్‌బాబు నటించిన చిత్రాలుఅనేకమందిని ఆకట్టుకున్నాయమ న్నారు. మాజీ ఎమ్మెల్సీ సుధాకర్, దొరబాబు, యోహాన్, రసూల్, శ్రీను, చిన్నరాముడు పాల్గొన్నారు.


నివాళులర్పిస్తున్న దృశ్యం

# ప్రకటనకే పరిమితమైన పీఆర్సీ

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:**


మాట్లాడుతున్న ఎస్.గోకారి

రాష్ట్రంలో ఉన్న ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్లకు సంబంధించిన 12వ పీఆర్సీ ప్రకటనకే పరిమితమైందని, పీఆర్సీ అమలుపై ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు ఎస్.గోకారి విమర్శించారు. ఆదివారం ఆయన విలేఖరులతో మాట్లాడారు. నిత్యావసర ధరలు పెరుగుతున్న ఉపాధ్యాయులు, పెన్షనర్లు జీతాలు పెంచకపోవడం దారుణమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తుందన్నారు. ప్రభుత్వం వెంటనే పాతపెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో వచ్చే ఎన్నికల్లో ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించకతప్పదన్నారు.




